పూర్వ మీమాంసా దర్శనము

(జైమిని మహర్షి)

(మొదటి భాగము)

సాహిత్య ఎకాడమీ పురస్కార గ్రహీత

కళాప్రపూర్ణ

చర్ల గణపతిశాస్త్రి

ఒక విన్నపం

ఈ తెనుగు నేలపై నన్నయనుండి నేటివరకు ఎందరో సంస్కృతాంధ్ర కవిపండితులు సృష్టి భాషను పరిష్కృతము చేసి వెలలేని తలలేని కావ్య ప్రపంచమును సృష్టి చేసినారు. లౌకికపు కవిపండితుల మధ్యనుంచి నేటికాలము అనగా ఈ 20వ శతాబ్దములో కూడ పండితులు, కవులు యెందరో జన్మించారు. వారిలో గండపెండరాలు, కవిసార్వభౌమ, కవిసామ్రాట్టు, జ్ఞానపీఠ అవార్డు గ్రహీతలున్నారు. శతాధిక గ్రంథములను రచించినవారున్నారు. సాహిత్య ప్రక్రియలో గల ఉద్గ్రంథముల నుండి, నవలలు, నాటకాలు, పాటలు, ఇంకా, ఇంకా గలవాని వన్నిటిని చేపట్టి కలాన్ని ఖడ్గమువలె ఝళిపించి భేష్ అని అనిపించుకున్నవారును ఉన్నారు. అట్టివారిలో ఈనాటి (అనగా 20వ శతాబ్దములో) కవిపండితులలో విలక్షణమైన భూమికను అన్ని రంగాలలో పోషించిన ప్రముఖులు బ్రహ్మర్షితుల్యులు శ్రీ చర్ల గణపతిశాస్త్రిగారు.

శ్రీ గణపతిశాస్త్రిగారి పాండిత్య వైభవాన్ని గురించి చెప్పగల స్తోమత నాకు లేదు. అయితే చిరకాలము వారితో చాల సన్నిహితముగ నుండుట వలనను, వారు చెప్పగ వినుటవలనను సాహసించి ఈ రెండు మాటలు వ్రాయుచున్నాను.

వీరిది పండిత వంశము, పండితులకు జన్మస్థానముగ పేరొందిన కాకరపల్లు వీరి జన్మస్థలము. జనకులు శ్రీ నారాయణశాస్త్రిగారు పేరుగల పండితులు. తండ్రిగారివద్దనే విద్యాభ్యాసం చేశారు. వ్యాసునకు, శుక బ్రహ్మవలె, నారాయణశాస్త్రిగారికి గణపతిశాస్త్రిగారు.

శ్రీ గణపతిశాస్త్రిగారు తెనుగు భాషలోనే గ్రంథరచన చేసినప్పటికి వారికి అభిమానపాత్రులైనవారు సంస్కృత కవులే. వాల్మీకి, వ్యాసుడు, కాళిదాసు ఈ మువ్వురియందు వారికి మక్కువ ఎక్కువ. శ్రీ శాస్త్రిగారు

అభిమానించిన తెలుగు కవులెవరో నాకు తెలియదు. అనగా వారికి సంస్కృతభాషపై యెనలేని గౌరవాభిమానములని చెప్పటేగాని మరొకటి కాదు. సంస్కృతభాషా విచారమునకు వారు ఎంత కృషి సల్పినది విశాఖ పట్టణవాసులకు తెలియును. అందుకొఱకు సులభ సంస్కృత చంద్రిక అను పుస్తకము నాల్గుభాషలలో మొదట ముద్రింపించినారు. తదుపరి తెలుగులో ముద్రించినారు. "నేను సంస్కృతము నేర్చుకుంటాను" అని తమ దగ్గరకు వచ్చినవారికి సంస్కృతము నేర్పుటయే తమ ధ్యేయముగా పెట్టుకున్నారు వారు.

శ్రీ గణపతి శాస్త్రిగారు చేసినది అనువాదమే అయినను అది కూడ ఒక విలక్షణముగ చేసిన పని. వారు సామాన్యముగ ఆంధ్రకవి పండితుల వలె గాక ఎక్కువగ శాస్త్ర గ్రంథముల అనువాదమునకు పూనుకొన్నారు. దర్శనములు, భగవద్గీత, బ్రహ్మసూత్రములు, పూర్వమీమాంస, ఉపనిషత్తులు, వేదమంత్రార్థ వివరణ, తెనుగు వ్యాకరణము, సాహిత్య సౌందర్య దర్శనము, రాగమూర్ఛనలు, గాంధర్వవేదము, వేదవిజ్ఞానము, యోగ సర్వస్వము యిత్యాదిగ. ఇది వీరిలో గల విలక్షణత. ఇటువంటి గ్రంథాలను ఇప్పుడి మధ్య ఎవ్వరును స్పృశించలేదు. ఇవి ఒక వర్గము వారికి మాత్రమే. ఈ విషయము శాస్త్రిగారే వదేవదే అన్నారు, అనుకొన్నారు. అంతమాత్రముచేత వదలివేయరాదని భావించి, అనువదించి, ముద్రణాలను స్థాపించి, ధన సంపాదనయందు ఆసక్తిచూపక, ఉన్న నుక్షేత్రములను తెగనమ్మి అచ్చువేసి ఆంధ్ర ప్రజానీకానికి అందించారు. ఇటువంటి పని ఎంతమంది చేయగలరుఁ చేశారుఁ

కేవలము ధన సంపాదనమే ధ్యేయముగ పెట్టుకుని సంస్కృతము నభ్యసించినవారికి బోధపడని ఈ శాస్త్ర గ్రంథములు సామాన్యులకు అర్థ మగుటెట్లుఁ ఈ విషయమును దృష్టిలో మంచుకొనియే శాస్త్రిగారు తక్కువ శ్రమతో తేలికగా అర్థము చేసుకొనుటకై అనువాదములు చేసి అందించి నారు అంధ్రులకు.

అంతేకాదు, శాస్త్రిగారు ఎంతటి పండితులో అంతటి వినయశీలు. వారు పండితులను ఎంతగా ఆదరించి గౌరవించెడివారో, అంతగానే ఓ, న, మాలు నేర్వకుండా రచనలుచేసే సామాన్య రచయితలను కూడ గౌరవించే వారు, ఆదరించేవారు. ఇది వారి వ్యక్తిత్వము.

ఇక ఆధ్యాత్మికవరంగా ఎంతో ఎదిగిపోయినవ్యక్తి శ్రీ చర్ల గణపతి శాస్త్రిగారు. పెనరగింజను నానబెట్టి మొక్క మొలచిన తరువాత తినడం అంటే నిద్రిపోతున్న పాణిని లేపి హత్య చేసినట్లని వారి భావము. ఇది ఒక మచ్చుతునక.

ప్రకృతమునకు ఈ పూర్వ మీమాంసా దర్శనమును ప్రాసి అచ్చునకు ఉపక్రమించి, సాగుతుండగా, వారు తామే న్యాయముగ పూర్తిపులు దిద్దుకొందామని అనుకున్నారు. కాని గ్రంథము పూర్తి కాకుండానే వారి జీవితకాలము పూర్తిఅగుటచేతను, నాకు ఈ శాస్త్రగ్రంథముతో పరిచయము లేకపోవుటచేతను, వారి వ్రాతప్రతిలోని అక్షరములు సరిగా నుండనందు నను, కొంతవరకు పూర్తిపులు దిద్ది, తరువాత అశక్తతను మానినందువలన, ఈ గ్రంథము ప్రథమ భాగముగా నింతవరకు విడుదల చేయడమైనది. ముందిగా దీని తరువాయి భాగము కూడ వారి కుటుంబ సభ్యులు పూర్తి చేయాలన్న తలంపుతో నున్నారు. ఆ నారాయణుడు ఈ కార్యమును నిర్విఘ్నముగ నెఱవేర్చు శక్తి సామర్థ్యములను వారి కుటుంబ సభ్యులకు ఇచ్చుగాక.

ఇట్లు
భక్తజన సేవకుడు
కోపల్లె రామమూర్తి

తొలిపలుకు

ఆచార్య దివాకర్ల రామమూర్తి

బ్రహ్మశ్రీ కళావర్జిపూర్ణ చర్ల గణపతిశాస్త్రిగారు కాకరపర్తి పండితులు పితృపాదులకడ సంస్కృతాంధ్ర సాహిత్యములు, ఉపనిషచ్ఛాస్త్ర పారావారమును తుదముట్ట నభ్యసించిన దిట్టలు. జన్మతః భారత సంస్కృత్యభిమానులు, నిష్కళంక దేశభక్తులు.

భారతదేశపు సంస్కృతికి ఊనికిపట్టు వేదవాఙ్మయము, వేదవాఙ్మయము బహుశాఖోపశాఖలతో విరాజిల్లినది. ప్రతి శాఖాధ్యయనమునకు కొంత పూర్వ సంస్కారము తర్క సాహాయ్యము ఎంతయో కావలయును.

శ్రీ శాస్త్రిగారు పుట్టి నేర్చుకొనెనో, పుట్టకయే తద్విజ్ఞానము పంకజ్ఞి మించినదో పూర్వ సుకృత విశేషమున,

పండ్రెండు వర్ధానములయిన యుపనిషత్తులను, బ్రహ్మసూత్రములను, దర్శనములను, వేదవిజ్ఞానమును ననువదించి పఠితలకు సమర్పించినారు. వారి యనువాదమపురూపమయినది. తత్తద్విషయికములయిన భాష్యములను కూలంకషముగా విమర్శించి, పూర్వ రచయితల విధానాలను దిలకించి, పద్ధతమును, ధర్మవిరోధ రహితములయిన మూలాభిప్రాయాభిన్నములయినవియు నగు అర్థముల గ్రహించి, సరళశైలిలో తెనుగులో అనువాదము సాగినది. కొన్ని కొన్నింటికి అనువాదములను పద్యములలో వర్ధానముగా దెనుగు అనుష్టుప్పులలో వారు చేసిరి. అనువాదము శాస్త్రిగారి దృష్టిలో వారి పాండిత్య పరికర్షణ, వైదుష్య విశారదత్వమునకు కాక, మూలగ్రంథ హృదయమును యథావర్ధసిద్ధ భాషోపవన్న సిద్ధాంతానుసరముగా రచించుట.

వారి యనువాదములు శ్రద్ధతో జనువందగినవి. జిజ్ఞాసతో తత్త్వమెఱుంగందగినవి. అప్పుడే యవి సుబోధకములు, హృదయానందదాయకములు.

శాస్త్రిగారి వైదిక గ్రంథానువాదము పండితామోదకరముగా జరిగినవి. శ్రీ గణపతి శాస్త్రిగారు, ఒక వంక రామాయణాదులను వద్యములలో ననువదించుచు, మహాపురుష జీవితములను ధర్మశాస్త్రములను, ఋగ్వేదానువాదమును జరిపి పరిత్ప లోకమునకెంతయో సేవచేసిన ధన్యులు. వారు వేద వాఙ్మయము మొదలుకొని, స్తోత్రమంజరి వఱకు రచించిరి. భక్తి సూత్రములు, నారదపాండిత్యాలవి గుదికూర్చి భాగవత పద్యోదాహరణములతో నొసంగిరి. ఇది యొక సామాన్య మనీషి సాధింపఁదగినది కాదు!

వారు దర్శన షట్కము ననువదించిరి. వానిలో ఈ పూర్వమీమాంసా దర్శనము ఒకటి.

వారి నిర్యాణానంతరము లిఖిత ప్రతిని కుమార్తెలు వారి లలితా ముద్రణాలయమున ముద్రింపించి తండ్రి యెడగల భక్తిని ప్రదర్శించుకొనిరి. శాస్త్రిగారిది నిర్దుష్టమయిన ఆదర్శము. భారతీయ వైదిక సంస్కృతి యందలి విశిష్టములను ప్రజలకందించుట. ఆ యాశయపరిపూర్తికి వారు దివానిశలు శ్రమించిరి. అట్టి శాస్త్ర విచారణ గ్రంథములలో ఈ పూర్వమీమాంసా దర్శనమొకటి.

"మీమాంసా—మాన్, విచారే" పరిపూర్ణమయిన, లేదా, కూలంకష మైన విచారణ—సమాలోచనము.

ఆయర్థముననే 'కావ్యమీమాంస" త్రైత్తిరీయమున ఆనందమీమాంస అను పదములు వాడఁబడినవి. హిందూవేదాంతము షడ్దర్శనములలో వ్యక్తీకరింపఁబడినది. ఈ ఆరు దర్శనములు మొదట రెండింటిగానె విభజింపఁబడి యుండినవి.

1) పూర్వమీమాంస, లేక కర్మమీమాంస. ఇది జైమినిచే వ్రణీతము.
2) ఉత్తరమీమాంస—లేక బ్రహ్మమీమాంస. ఇది బాదరాయణ (వ్యాస వ్రణీతము.

కాని రెండింటి విషయములలో సామ్యములు చాల తక్కువ ఈ రెండింటిని కళాపరిపూర్ణులు శాస్త్రి గారనువదించి జిజ్ఞాసువుల కెంతయో యుపకారమాచరించిరి.

పూర్వ మీమాంస వేదోక్తమయిన కర్మకాండ విషయమున సంబంధము కలిగినది. అంతియకాక, — వేదవాక్యముల యర్థావబోధ మందు యత్కించిత్సంశయమున్న మీమాంస నిర్ణయించి, సిద్ధాంతమొనర్చినది.

ఉత్తర మీమాంస బ్రహ్మవిషయమును విచారించును.

పూర్వ మీమాంస కర్మ సిద్ధాంతద్యోతకము.

ఈ పూర్వ మీమాంసా దర్శనమునందలి భాగములకు అధికరణములందురు. అధికరణమున, విషయము, సంశయము, పూర్వపక్షము, సిద్ధాంతము, ప్రయోజనము - అనునవి పరిస్ఫుటముగా విమర్శింపఁబడును. సూక్ష్మముగ విచారము సాగుచునే సిద్ధాంతము స్థాపింపఁబడును. ధర్మలక్షణాధికరణము, ధర్మప్రామాణ్య వరోక్షాధికరణము, వేదము స్వతఃప్రమాణమును అధికరణము, శబ్దము నిత్యమను నధికరణము, వేదములు పౌరుషేయములను అధికరణము మున్నగునవి కలవు. ఒక యధికరణమును వాదోపవాదములను శ్రద్ధగా నవగాహన చేసికొనుచు చదువవలయును.

ఇందు సంస్కృత మూలములు యథాతథముగా ప్రాయఁబడి, వానిపై వచ్చు వాదోపవాదములను పూర్వపక్ష సిద్ధాంత ప్రయోజనములు వివరింపఁబడినవి.

ఇది శాస్త్ర విచారము కథ కాదు. ప్రాచీన వేదమూలముల యందు తద్వివరణములయందు విశ్వాసముంచి, జ్ఞానార్జనమునకు చదువఁదగినది.

అప్పుడే వివేకముదయించును, భారతీయ సంస్కృతియందాదరము కలుగును.

ఇది యొక యపూర్వ రచనము.

ఇట్టి వైదిక విజ్ఞాన జ్యోతిని వెలిగించుటకై నంతతము యత్నించి కృతకృత్యులై జీవితమును భారత సంస్కృతికి అర్పించిన శ్రీ శాస్త్రిగారికి ఒడలెల్ల చేతులుగా నమస్కరించినను ఋణము తీరదు.

పఠితలకు కర్తవ్యమొకటి యున్నది. గ్రంథమును జదివి విజ్ఞానవంతులై ఆనందించి భారతీయ సంస్కృతికి నీరాజనమొసంగుట. అప్పుడే శాస్త్రిగారికి హృదయతృప్తి.

మద్గురుమూర్తయే నమః.

దేవగురునమస్కృతి

అగజానన పద్మపవిత్ర
ని, గజానను, భక్తులకు ననేక దశను గొ
ప్పగఁ గూర్చెడి యేక దశను
పగలును రాత్రియు మిగుల నపాసింతు యెదన్

తొల నారాయణుఁ డాత్మరూపమున నెందున్ క్షీర మట్లొప్పి లీ
లలకై యావయి పాలమీగడయటుల్ వ్యక్తాకృతిం బొంది ని
ర్మల మాకాశము నందు గాలి, జ్వలనం బాపై నటన్ నీరునం
దిల,యన్నంబయి జీవియైవెలుగు నా యీశున్ నదా మ్రొక్కెదన్

శ్రీనారాయణ శాస్త్రి వి
జ్ఞాన ధురీణుని ననేక శాస్త్రజుఁ గవీ
శుని జనకుఁని దలఁచి
యేననఁగా ఋషుల కృత మహోద్ధి మథింతున్

ఆ దిన్‌సృష్టికి ముందు కేవల మొకేయాత్మఁబ వైయుండి యా
మీఁదన్ సత్త్వరజస్తమోగుణములన్ బెంపొంది భిన్నుండవై
కాదే సృష్టియుఁ దత్స్థితిప్రళయముల్ గావించి మోదింతు వా
వేధో విష్ణుహరత్రిమూర్తికిని నివ్వే నీకు మా దండముల్

మూర్తి యదొక్కటె విడి చేసె మూడు పనులు
ముఁదు వెనుక మూఁడింటికి మామూలు మాట
హరి హరున కాది, హరుఁడొకప్డతని కాది
వారికిని బ్రహ్మ, బ్రహ్మకు వారునాది

— o —

పూర్వ మీమాంసా దర్శనము-

మొదటి అధ్యాయము-మొదటి పాదము

1 ధర్మ జిజ్ఞాసాధి కరణము.

1 సూ. అథాతో ధర్మ జిజ్ఞాసా.

అథ- మఱి వేదాధ్యయనము గురుకులమునఁ జేసినపిదప

అతః- విచారణ పూర్వక వేదాధ్యయనము ప్రాప్తించినందువలన

ధర్మ జిజ్ఞాసా- ధర్మము యొక్క జిజ్ఞాస (తెలిసికొనఁగోరిక) చేయుచున్నది.

సూ. మఱి యింక గురుకులమున వేదమును జదివిన పిదప వేదమును విచారణా ఆర్థ పూర్వకముగఁ దెలిసికొను ప్రవృత్తి గలిగినందువలన ధర్మ జిజ్ఞాస చేయబడు చున్నది.

వివ:- విషయము, సంశయము పూర్వపక్షముసిద్ధాంతము ప్రయోజనముఅనునవి గలదానిని అధికరణమందురు. ఏదేని ఒకటిచెప్పఁదలఁచివప్పుడు అందుఁ జెప్పఁదగినవిషయము దానిని గుర్చిన సంశయము. అందు ప్రతిపక్షులు చేయు పూర్వ పక్షము. దానిని ఖండించి చెప్పు సిద్ధాంతము, దానివలనఁ గలుగు ప్రయోజనము ఇవి యన్నియు అధికరణములో నుండును. స్వాధ్యాయో ఽధ్యేతవ్యః వేదము చదవఁదగినది. అన్నది విషయము. ఈ యధ్యయనము స్వర్గము కొఱకా? అర్థజ్ఞానము కొఱకా అని సంశయము, స్వర్గము కొఱకె అధ్యయము చేయ వలయును. భారతాధ్యయ నాదులందు అర్థము ఇమిడ్చియుండుట వలన అధ్యయనము అర్థ జ్ఞానము కొఱకుకాదు. అని పూర్వపక్షము. భారతాధ్యయ వాదులందువలె వేదార్థము క్లుప్తముకాదు కాన అర్థజ్ఞానము కొఱకని సిద్ధాంతము. దీని వలన స్వర్గము ప్రయోజనము. ఇట్లు అన్ని యధికరణములందును గ్రహింప వలయును.

గురుకులమున వేదము చదివి బ్రహ్మచారియగు వటువు ఇంటికి రాక పూర్వమె ధర్మమును గూర్చి తెలిసికొనఁ గోరవలయును.

2. ధర్మ లక్షణాధి కరణము.

2 మూ. చోదనా లక్షణో ఽర్థో ధర్మః

చోగనా-వేదమందలి విధిబోధకవాక్యము. నిషేధబోధకవాక్యమును లక్షణఃలక్షణముగాఁగల అర్థము -పురుషార్థము ధర్మము అనబడును.

సూ. వేదమందలి ప్రవర్తక విధి బోధక వాక్యములచేఁను నివర్తక విధి బోధక వాక్యములచేతను బోధింపఁబడిన యర్థము ధర్మము.

వివ:- వేదము విధి, మంత్రములు, అర్థవాదములు నామధేయములుఅని నాలుగు విధములుగా నుండును.

బ్రాహ్మణ భాగము విధి బోధకము మంత్రము స్తుతి వ్రిశంసా పరములు. అవి యాగాది ప్రయోగకాలమందు అర్థస్మరణకు హేతువులై యుపయోగించును. అర్థవాదములు బ్రాహ్మణ శేషములు అర్థవాదములు యజ్ఞదేవతా హోమాది నామములు నామధేయములు. "యజేత స్వర్గకామః" స్వర్గము కోరువాడు యజించవలెను. అన్నది యజ్ఞమందుప్రవ్రిర్తింపజేయు ప్రవర్తకవిధి వాక్యము. నహింస్యాత్ సర్వాభూతాని" ఏ భూతములను హింసింపరాదు. ఇత్యాది హింసాదులను నిషేధి చి నివర్తింపఁజేయు నివర్తక విధులు విధివాక్యములు భూత భవిష్యద్వర్తమాన సూక్ష్మ వ్యవహిత విప్రకృష్టాది విషయములను దెలుపుటకు సమర్థమైనవి. ఇతరములు అట్లు దెలుపుటకు సమర్థమైనవిగావు. శ్రేయస్కరములైన జ్యోతిష్టోమాదికములు అర్థములు. ప్రత్యవాయ జనకములు అనర్థకములు. వేదములు ప్రత్యక్షముచేఁగాని అనుమానముచేఁగాని తెలియబడని స్వర్గాది విషయములను బోధించునవిగాన అవి ఇతర విషయములనుదెలుపు గ్రంథములకంటె విలక్షణములు, అను సంగతి "ప్రత్యక్షేణాను మానేన యస్తూపాయోనలభ్యతే ఏనం విదంతి వేదేన తస్మాత్ వేదస్య వేదతా" అను సూక్తి తెలుపు చున్నది.

3. ధర్మ ప్రామాణ్య పరీక్షాధి కరణము–

ధర్మ జ్ఞానమునకుఁ బ్రత్యక్షము ప్రమాణము గాదని తెలిపెడి యధికరణము.

3 మూ. తస్య నిమిత్త పరీక్షిఃతస్య– ఆ ధర్మముయొక్క నిమిత్త– కారణములయొక్క ప్రమాణముల యొక్క పరీక్షిఃపరీక్ష చేయఁబడుచున్నది.

మూ. అధర్మమును తెలిసికొనుటకు నిమిత్తము పరీక్షింపబడుచున్నది.

వివ:– అ ధర్మమును తెలిసికొనుటకు సాధనములు వేద విధి వాక్య ములా? మఱి యితరములా? అని పరీక్షింపబడు చున్నదని భావము

4 మూ. సత్సంగప్రయోగే పురుషస్యేంద్రియాణాం బుద్ధిజన్మతత్ ప్రత్యక్షం అనిమిత్తం విద్యమానోపలంభాత్

పురుషస్య– పురుషునియొక్క ఇంద్రియాణాం– నేత్రాదులైన యింద్రియ ములకు, సత్– ఉన్నవస్తువులతో విషయములతో, సంప్రయోగే– సంబం ధమున్నది బుద్ధిజన్మ– బుద్ధియందు పుట్టునది తత్– అది ప్రత్యక్షము– ప్రత్యక్షమన బడును. విద్యమాన– ఎదురుగఉన్న వస్తువులను మాత్రమె ఉపలంభాత్ గ్రహించుటవలన అది అనిమిత్తం– ధర్మస్వరూప నిర్ణయము నకు, నిమిత్తముగాదు.

మూ. పురుషుని యింద్రియములకు తమయెదుటి విషయములతో సన్నికర్షమున్నపుడు పుట్టునట్టి ప్రత్యక్షము ఎదుటి వస్తువులను మాత్రమె గ్రహించునదిగాన అది అప్రత్యక్షమైన ధర్మమును నిర్ణయించుటకు నిమి త్తము గాదు.

వివ:– ఇంద్రియములు ధర్మ నిర్ణయముతో సాధనములుగా నిర సించుటచేత ప్రత్యక్షజ్ఞానమును ఆధారముగాఁ జేసికొని యేర్పడు నను

మాసోవ మానార్థా పత్తులను ప్రమాణములు ధర్మమును నిర్ణయించునవి గావు. ఇందు భావరూపమైన ప్రత్యక్షాదులు ధర్మ నిర్ణాయకములు గావని నిరాకరింపఁ బడెను.

5. ధర్మ విషయములో వేదము స్వతఃపరిమాణము తెలుపు నధికరణము.

సూ. ఔత్పత్తికస్తు శబ్ద స్యార్థేన సంబంధాత్తస్య జ్ఞానముపదేశో అవ్యతిరేకశ్చార్థేనుపలబ్ధే తత్ప్రమాణం బాదరాయ స్యానపేక్షత్వాత్.

శబ్దస్య=శబ్దమునకు, అర్థేన=అర్థముతోఁ గలసంబంధ: సంబంధము, ఔత్పత్తికఃసహజము నిత్యమైనది. తస్య ఆశబ్దార్థమునకు, జ్ఞానం=జ్ఞానము గలిగించునది. ఉపదేశము, ఆప్తోపదేశమైన వేదము, అది, అనుపలబ్ధే ప్రత్యక్షాదులచే గ్రహింప బడని, అర్థే=అర్థమందు అవ్యతిరేకఃవ్యభిచరించునదిగాదు, కనుక అది వేదవిధివాక్యము. అనపేక్షత్వాత-ఇతర పురుషుని యొక్కగాని ఇతర వస్తుత్వాది పదార్థయముల యొక్క అపేక్ష లేక పోవుటవల్ల బాదరాయస్య-వ్యాసునికి పరమాణం-ప్రమాణమే.

సూ. శబ్దమునకు అర్థముతో గల సంబంధము నిత్యముగాన అనిత్యమైన శబ్దార్థముల జ్ఞానము గలిగించు వేదము ప్రత్యక్షాదులచే గ్రహింప బడని యర్థమువి పర్యయసంశయాదులగు గలిగింపక నిశ్చయ జ్ఞానమును గలిగించుచుదిగాన ఇతర జ్ఞానములను అపెక్షింపక స్వతంత్రముగాఁ దెలుపునది అది వ్యాసునికి ప్రమాణమె యగును.

వివ:- శబ్దము అర్థజ్ఞానమును గలిగించునది పరితోపాదకము. ఆరము శబ్దమువల్ల గలిగిన జ్ఞానము పరితోపాద్యము, ఈ రెండింటి సంబంధము నిత్యము. "అగ్నిహోత్రం జుహుయాత్" అగ్ని హోత్రమున హోమము చేయవలయును అనువాక్యము కాలత్రయమందును దానియర్థమును అతిక్రమించి పరివర్తింపదు కాన ఇది ఇతరాపేక్ష లేకుండచే స్వయముగఁ ప్రమాణమనిభావము ఇందు ఆభావబోధకమైన యనువాదశబ్దికి గమ్యమగునడ ఖండింపఁబడినది.

6. శబ్దము నిత్యము అను తెలుపు నధికరణము

6 మూ. కర్మైకే తత్ర దర్శనాత్,

తత్ర=కంఠతాల్వాది ప్రయత్నముల తరువాత, దర్శనాత్=కనిపించుట వల్ల ఏకే=కొందఱు, కర్మ= (శబ్దము) కార్యమని (అనిత్యమని) అందురు.

సూ. కంఠము తాలువులు మొదలయిన యవయవముల ప్రయత్నము తరువాత వినబడుట వలన శబ్దము అనిత్యమని అక్ష పాదాదులు చెప్పుదురు.

వివ:– ఇంక పూర్వ పక్ష సూత్రములు చెప్పబడు చున్నవి. శబ్దార్థముల సంబంధము నిత్యమనియు అనిత్యమైన వేదవిధి వాక్యము ప్రమాణమని ఇదివరలో జెప్పబడినదానిని ఖండించు సూత్రమిది. ప్రయత్నోత్తర కాలమందుఁ గనిపించుటవలన శబ్దముఅనిత్యము. ఇట్టి యనిత్యమైన శబ్దముల స్వరూపమైన వేదవిధి వాక్యములబట్టి ప్రామాణ్యమును జెప్పుట సరికాదని పూర్వపక్షయొక్క యాక్షేపము. గౌతమాది నైయాయికుల మతమిది.

7 మూ. అస్థానాత్.

అస్థానాత్=ఉచ్చరించిన పిదప స్థిరముగా నుండదుగాన అనిత్యము.

వివ:– ఉచ్చరించుటకుఁ బూర్వము శబ్దము కనిపించదు. ఉచ్చారణ సమయమున మాత్రమె కనిపించి తరువాతఁ గనిపించదు నశించి పోవు చున్నది కాన దానికి స్థిరత్వము లేదు అది అనిత్యమని భావము.

8 మూ. కరోతి శబ్దాత్.

కరోతి=శబ్దము చేయుచున్నాడు అను శబ్దాత్=శబ్ద వ్యవహారము వల్ల

సూ. చప్పుడు చేయుచున్నాడు అను వ్యవహారమును బట్టి శబ్దము అనిత్యము.

వివ:– చప్పుడు చేయుము చప్పుడు చేయకు, చప్పుడు చేయుచున్నాడు మొదలగు వ్యవహారములబట్టి ఇదివరకు లేనిచప్పుడు ఇప్పుడు చేయుచున్నాడని తెలియు చున్నది గాన శబ్దము అనిత్యమని భావము.

9 మూ. సత్త్వాంతరేచ యాగవద్యాత్

సత్త్వాంతరేచ=ఇతర ప్రాణులయందును ఆశబ్దము యాగవద్యాత్ ఒకే సవ యమున ఒకేసరిగా నుచ్చరింపబడి కనిపించుటవలన శబ్దము అనిత్యము.

వివ:- అనేక పురుషాదుల చేత అనేక దేశకాలాదులందు ఒకేసారిగా నుచ్చరింపబడునది కార్యము అనేకము అది ఏకము నిత్యము కాజాల దని భావము. ఘటము పటము మొదలయిన శబ్దములను ఇక్కడవారు పలుకుదురు. అక్కడివారు వానినే పలుకుదురు. కాన అనిత్యమని భావము.

10 మూ. వ్యకృతి వికృత్యోశ్చ.

ప్రకృతి వికృత్యోఃచ=వ్యకృతి వికృతులను బట్టియు

మూ. వ్యాకరణ శాస్త్రములందు సూర్యోదయము ఇత్యాది. స్థలము లందు అకార ఉకారములు ప్రకృతిగాను ఓ కారము వికృతిగాను జెప్పుట వల్లను శబ్దము నిత్యముగాదు.

వివ:- సూర్యోదయాది శబ్దముల సంధ్యాదులందు అకార ఉకార స్థానములందు ఓకారము వచ్చును. హర్యాదులు అనుచోట వ్యకృతి యను ఆకారమునకు యకారము వికృతి వచ్చును. అవి ఇత్యాదికమగ జెప్పుటచేత వ్యకృతిగా నున్నది వికారము పొందుచున్నపుడు అది యెట్లు నిత్యమగును. అది నిత్యమైనచో ఒకే రకముగా నుండవలయును గదా అని యాక్షేపము.

మూ. వృద్ధిశ్చ కర్తృ భూమ్నాన్య,

కర్తృ=ఉచ్చరించు కర్తయొక్క, భూమ్నా=ఆధిక్యముచే, అన్య=ఈశబ్ద ము యొక్క, వృద్ధిః చ= వృద్ధికూడ

మూ. ఉచ్చరించు వారెక్కువగా నున్నను ఈ శబ్దము పెద్దది విన బడుచున్నది గావునను ఇది యనిత్యము

వివ:- చాలమంది ఉచ్చరించినపుడు ఆ శబ్దము పెద్దదిగా వ్యక్త మగుచున్నది. అది అభివ్యక్తమైనపుడు చాల మందిచే తక్కువమందిచే

గూడ నుచ్చరింప బడినది అ శబ్దము అంతమాత్రముగానె గ్రహించ బడ వలసి యున్నది. అది పెద్దదిగా వినబడు చున్నది. అది నిత్యమైనచో ఒ ఇ విధముగానే వినబడవలయును గాన అది అనిత్యమని పూర్వపక్షము.

12 మూ. సమంతు తత్ర దర్శనం

తత్ర= ప్రయత్న కాలమందు, దర్శనంతు= కనిపించుటయైతే, సమం= సమమె

సూ. శబ్దము ప్రయత్నకాలమందుఁ గనిపించుటయను పంగతి శబ్ద నిత్యతా నిత్యత్వ పక్షములు రెండింటియందు సమముగానే యుండును.

వివ;_ ఇది సిద్ధాంత సూత్రము. శబ్దము కరతాల్వాది స్థానముల వచ్చిన కార్యమని చెప్పినప్పుడు అనిత్యమని యన్నను అట్లుగాదు. కంఠ తాల్వాది స్థానములవల్ల బుట్టదుకాని యభి వ్యక్తమగునని చెప్పినప్పుడు నిత్యమని అన్నను రెండు పక్షములందు ప్రయత్నోత్తర కాలములందు శ్రుతి గోచరమగుట సమాన మని భావము.

13 మూ. సతఃపరశ్రద్దర్శనం విషయా నాగమాత.

విషయ=వ్యాప్తి విషమగు శబ్దమునకు, అనాగమాత్=సంబంధము లేక పోవుటవలన, సతః ఉన్నదానికి, ఆదర్శనం=కనిపించకపోవుట పరం= యుక్తము.

సూ. విషయమైన శబ్దమునకు దానిని వ్యక్తము చేయు సంయోగ విభాగములతో ముందుగాని తర్వాతగాని సంబంధము లేకపోవుట వలన (ఉన్నదే స్థిరముగా నున్నది) కనిపించుట లేదనుట యుక్తము.

వివ:. శబ్దమును అభివ్యక్తి పఱచునవి సంయోగ విభాగములె, కాని సంయోగ విభాగములు శబ్దమును జేయవు పోగొట్టవు. వాయు తరంగములను బట్టి ఆ శబ్దమే చెవి రంధ్రమును బ్రవేశించి వ్యక్తము చేయును. అభి భూతముచే ప్రేరింపబడి వాయువులు ఇతర వాయువులను బాధించుచు అన్ని దిక్కులందున్న సంయోగ విభాగములను పుట్టించును.

వానివేగమున్నంత వఱకె అవి అట్లే నిలిచి యుండును. అవి వాయు తరంగములు ముగియనప్పడె శబ్దము మనకు తోచును. కావున అస్థిరముగా నున్న శబ్దమును అభివ్యక్త పఱచునేగాని పుట్టింపవు. కాన ఆవిర్భార్యమ అందుచే అనిత్యములని చెప్పరాదని భావము. కనుక స్థిరముగా నుండవు గాన అవి అస్థిరత్వమును బట్టిచెప్పు భాగము కుదరదు. ఇట్లు 7వ సూత్రమునకు ఇది ఖండనము. అడ్డు గలిగించు వాయ్వాదులు లేనిచో అనుకూల వాయువును బట్టి ఆకాశమున శబ్దము ఉపలబ్ధమగును. సంయోగ విభాగములు పైకిం గనిపింపవు గాని చెవియందు శబ్దము ప్రాదుర్భవించునని తెలియునది.

14 మూ. ప్రయోగ స్య వరం

ప్రయోగస్య=ప్రయోగముయొక్కఅర్థమునకు వరం=తాత్పర్య గ్రాహకము

నూ. శబ్దము చేయుచున్నాడు అను వ్యవహారమును బట్టి శబ్దము అనిత్యము అని చెప్పిన వాక్యములో శబ్దముచేయు చున్నాడు అనుచోట శబ్దము యుచ్చారణ వరమైనది,

వివ:- పేడ చేయుచున్నాడు అనుచోట పేడ ముద్దలు చేయు చున్నాడు అనియర్థము చెప్పుకొనునట్లు శబ్దము చేయుచున్నాడు అక్కడ అనుకరణ శబ్దములతో శబ్దముల యుచ్చారణము చేయు చున్నాడు. అను వ్యవహారమును బట్టి శబ్దము అనిత్యమనరాదని భావము ఇది 8 సూత్రమునకు ఖండనము.

15 మూ. ఆదిత్యవ ద్యోగ వద్యం.

యోగ వద్యం= ఒక మాటుగా అనేక స్థలములందు కొందబడుట. ఆదిత్య వత్= సూర్యుడివలె.

నూ. ఎట్లు సూర్యుడు ఒకడే యయ్యును అనేకులకు అనేకస్థలము లందుఁ గనిపించుచున్నాడో అట్లే శబ్దము నిత్యమే యైనను అనేకులకు అనేక స్థలములందు గొప్పదిగా గ్రహింప బడుచున్నది.

వివ:- ఆకాశ గతమైన శబ్దమొకటేకాని సూర్యునివలె అనేకదేశస్థులచే అనేకులచేత గ్రహింప బడుచున్నది. ఆకాశమొక్కటే అందు వ్యాన

కముగానున్న శబ్దమును ఒకటే. దేశములో దానిని గ్రహించు జనులు భిన్నులైనంత మాత్రమున అది అనేకము అనిత్యము కాదని వాయువునకు సంబంధించిన సంయోగ విభాగములు అడివఱుకున్న ఆ శబ్దమునె చెవి దగ్గర వ్యక్తమును చేయును. కాని క్రొత్తగా కనిపింపదు అని భావము ఇది 9వ సూత్రమునకు ఖండనము.

18 మూ. శబ్దాంతర మవికారః

శబ్దాంతరము= సంధ్యాదులలోని ప్రకృతి వికృతులు ఇతర శబ్దములు. అవికారః= వికారములు కానివి

సూ. సూర్యోదయాది శబ్దములందున్న ఓ కారాదులు ఇతరవర్ణమునె గాని వికృతముగావు గాన శబ్దము నిత్యమె.

వివ:- సూర్యోదయము ఇత్యాది శబ్దములలో ఓ కారము మఱి యొక వర్ణమె కాని ఉకారమునకు వికారముగాదు. అకార ఉకారములు ప్రయోగింప వలసినపుడు ఓకారమును ప్రయోగింప వలయునని భావము సంధ్యాదులను జెప్పు వ్యాకరణాదులు బాలురకు సులభముగా తెలుపుటకు ప్రవర్తిల్లినవి. చాపల్లువాడు తృణమును గ్రహించునట్లు ఓ కారమును ప్రయోగించువాడు అకార ఉకారములను స్వీకరింపడు. తృణముల వికారముచావయైనట్లు పాల వికారము పెరుగైనట్లు అకార ఉకారముల వికారము ఓ కారము కాదు. అకార ఉకారములను దగ్గర ఉచ్చరింప వలసినపుడు ఓ కారమునను మఱియొక వర్ణమును ఉచ్చరింప వలయునని వ్యాకరణాదులు బోధించునని గ్రహింపవలయును. కాన ఇది 10వ సూత్రమునకు ఖండనము.

17 మూ. నాద వృద్ధివరా

నాదవృద్ధి= ధ్వనియె, వరా=ఆర్ధవరమైనది.

సూ:- శబ్దము పెద్దదిగా నున్ననుచోట శబ్దవృద్ధి వదము నాద వృద్ధి న వరమైనది.

వివ:- భేరులు మ్రోగించునప్పుడు అనేకులు ఒకేసారి వలుకునపుడు శబ్దము పెద్దగాఁ దోచుచున్నది. అది భేరీ మనుష్యాదులు గట్టిగా వలుఁట

వల్ల గలుగు చున్నదే శబ్దము పెద్దది చిన్నది యగుట చేతగాదు. అది ఎక్కువగా తక్కువగా చేయు చున్నది వీనిని బట్టి అది పెద్దదివలె అవయవ ములు గలది వలె తోచునుగాని శబ్దమును బట్టిగాదు. శబ్దమెపుడును ఒకే రీతిగా నుండును. కాన దానిని బట్టి శబ్దము అనిత్యమనరాదని భావము. ఇది 11వ సూత్రమునకు ఖండనము.

18 మూ. నిత్యస్తు స్యాద్దర్శనస్య పరార్థత్వాత్.
దర్శనస్య=ఉచ్చారణము, పరార్థత్వాత్=ఇతరుల కొఱకగుట వలన శబ్దము నిత్యస్తు=నిత్యమైనదే యగును.

సూ. శబ్దోచ్చారణము ఇతరులకు బోధించుటకే యగుటవలన శబ్దము నిత్యమె.

వివ:- ఇది సిద్ధాంత సూత్రము. శబ్దము ఉచ్చరించిన వెంటనే నశించినచో అది మునుపటి దుండదు గాన వినువారికి అర్థమును గలుగఁ జేయదు. అపుడది వ్యర్థమగును. శబ్దోచ్చారణము ఇతరులకొక విషయ మును తెలుపుటకే గదా. అది మన అనుభవములో ఈ శబ్దము వలన ఈ యర్థము నాకు తెలియు చున్నది శబము అనిత్యమైనచో అది మనకు అర్థమును గలుగఁ జెయదని భావము.

19 మూ. సర్వత్రయోగ వదర్శనాత్
సర్వత్ర= అన్నిచోట్ల యోగ వదర్శనాత్= ఒకే రీతిగా అర్థమగు చుండుటవల్ల శబ్దము నిత్యము.

వివ:- ఎంతమంది ఎన్నిచోట్ల గోవు మొదలగు శబ్దములను ఉచ్చ రించినను అర్థమగు చున్నది. అది భ్రమ మూలకముగాదు. అక్కడగోవు అన్నది సర్వ గోవులను జెప్పుచున్నది అది జాతి పరమైనది. ఆది యనిత్య మైనచో అన్నిచోట్ల అందఱకు ఎట్లు అర్థమగును. గవాది శబ్దములు అని త్య మైనపుడు అవి ఎప్పటికి నశించును గదా. అవి ఇతరులకెట్లు అర్థమగు బకు నిలచి యుండును. అవి నిత్యములు అన్నిచోట్ల అంత మందికి అర్థ ము ను గలిగించుచున్నవని భావము.

20 మూ. సంఖ్యా అభావాత్.

సంఖ్యా= వది గో శబ్దములని సంఖ్య, అభావాత్=లేకపోవుటవల్ల

సూ. ఒకే గో శబ్దమును చాలసార్లు ఉచ్చరించు చూన్నానందు గాని చాల గో శబ్దములను ఉచ్చరించుచున్నానని గవాది శబ్దముల సంఖ్య లేక పోవుట వలన శబ్దము నిత్యమె.

వివ:– వ్యవహారములో ఏ శబ్దమును ఉచ్చరించితినో దానినే చాలసార్లు ఉచ్చరించుచున్నాను అనియే గలదుగాని చాల గవాది శబ్దములను ఉచ్చరించు చున్నానని సంఖ్య లేకపోవుటవలన శబ్దము నిత్యము ఏ శబ్దమును పలికితినో దానినే పలుకు చున్నానునటలో ఇది వఱలోనున్న, దానినే పలుకు చున్నానని యేగాని క్రొత్తశబ్దమును పుట్టించి పలుకుచున్నానని సంఖ్యలేకపోవుట వలనను శబ్దము నిత్యమె గాని అనిత్యము గాదని భావము.

21 మూ. అపేక్ష త్వాత్.

అనపేక్షత్వాత్= అపేక్షింపఁ బడక పోవుటవలన

సూ. ఘట పటాదులు వాని యవయవములు నశించినచో అవి నశించునని వాని కారణములయిన యవయవాములు నశించుట అపేక్షింపఁ బడినట్లు శబ్దములు వాని యవయవాదుల నాశమును బట్టి నశించునని నాశ కారణములు తెలియఁ బడకపోవుటవల్ల అవి నిత్యము.

వివ:– అనిత్యములగు ఘటపటాదులు వాని యవయములగు కపాలములు తంతువులు నశించిన నశించుచున్నవి శబ్దముల కట్టి యవయవములు కనిపింపవు గాన అవినశింపవు నిత్యములని తెలియవలయు ననిభావము.

22 మూ. ప్రఖ్యాభావాచ్చయోగ్యస్య.

ప్రఖ్యా= ఉపలబ్ధి, యోగ్యస్య= కనిపించుటకు యోగ్యమైన శబ్దము అభావాతశ్చ= లేక పోవుటవలనను

సూ. కనిపింప యోగ్యమైన శబ్దము వాయువు అవయవములందు ఊప లబ్ధముకాక పోవుటవలనను శబ్దము అనిత్యముగాదు.

వివ:- వాయురావద్యతే శబ్దతాం వాయువు శబ్దత్వమును పొందు చున్నది. అని శిక్షాకారులు చెప్పుచున్నారు. దీనినిబట్టి శబ్దము వాయువు వల్లఁ బుట్టిన దనరాదు. శబ్దమేగనుక వాయు సంబంధించిన దైనచో వాయుపుయొక్క సన్నివేశ విశేషమైన కావలసి యుండును. వాయువు నకు సంబంధించిన యవ యములను శబ్దము నఁదున్నట్లు వస్త్రము లందు తంతులను గుర్తించినట్లు మనముగుర్తించుట లేదు. నాయువు స్పృశింపఁ బడినట్లు శబ్దము స్పృశింపఁ బడినట్లు శబ్దము స్పృశింపఁ బడుటయులేదు. కాన శబ్దము వాయువువల్లఁ గల్గినదని చెప్పి అనిత్య మనరాదనిభావము.

౭౫ మూ. లింగ దర్శనాచ్చ.

లింగ= కారణము, ధర్శనాత్‌చ= కనిపించుట వలనను.

సూ. వేదమందు శబ్దము నిత్యమనిచెప్పు సూచన కనిపించుట వల నను శబ్దము నిత్యము.

వివ:- "తస్మైనూన మభిద్యవే వాచా విరూపనిత్యయా వృష్టిం చోదస్వసుష్టుతిం" (తై_2-8-11_2) అను మంత్రములో వాచా విరూప నిత్యయా' అని చెప్పఁ బడినది. విరూప=రూపము కర్తృత్వములేని నిత్యయా= నిత్యయైన వాచా= వాక్కుతో అగ్నిని స్తుతింపుము అనిశబ్దము నిత్యమని చెప్పఁబడినది. ఈ వేదమంత్రము ప్రామాణ్యమువల్లఁ గూడ శబ్దము నిత్యమని భావము.

ఇది శబ్దము నిత్యమని చెప్పు నధికరణము

7. వేదము అర్థమును బోధించునది అనిచెప్పు నధికరణము

౭౪ మూ. ఉత్పత్తౌవా అవవాఃస్యురర్థ స్యాతన్నిమిత్తత్వాత్ అర్థస్య=పదముల యర్థము, అతన్నిమిత్తత్వాత్= వాక్య తాత్పర్యార్థ నిమిత్తమైనది కాక పోవుటవలన, ఉత్పత్తౌ= వాక్యార్థ తాత్పర్యమైన ధర్మ ము యొక్క యుత్పత్తిలో అవఃనా, = అప్రమాణములె.

సూ. పదముల యర్థము పురుష ప్రయత్నము లేకుండవాక్యార్థ తాత్పర్యార్థమయిన ధర్మోత్పత్తిలో నిమిత్తము గాదు. కాన శబ్దముస్వాభావికమై నిత్యమైనను వేదవిధి వాక్యార్థ రూపమైన చోదనలు వ్యర్థమాణములే గావు.

వివ:- ఇది పూర్వ పక్షసూత్రము. శబ్దము దాని యర్థ సంబంధము నిత్యమైనను చోదనా లక్షణమైనదిగాదు ధర్మము. అగ్ని హోత్రం జుహుయాత్ స్వర్గకామఃస్వర్గము కోరువాఁడు అగ్నిహోత్రమును హోమము చేయవలయును; అను దానిలోని ఏదో యొక పదమువల్ల స్వర్గము కలుగు నను సంగతి తోచుచున్నది. ఆ మూడు పదములు ఉచ్చరింపఁబడగా అది తోచుచున్నది. ఇంకొక నాలుగవ పదము లేదు. ఇందు పదములు వ్యర్థమైనవి. ని యర్థము నిత్యమే. వాక్యార్థ సముదాయము వ్యర్థమైనఁ బడలేదు. కనుక సముదాయార్థము కృత్రిమమైనఁ గావలయును వ్యామోహమైన గావలయును. పదార్థములె వాక్యార్థము గాదు. సామాన్యముగా పదము ఉండును. వాక్యార్థము విశేషముగా ఉండును. సామాన్యము వేరు విశేషము వేరు. దానికి సంబంధము లేక పోవుటవలన పదార్థము వల్ల వాక్యార్థము అవగతము గాదు. సంబంధనము లేనపుడు అవగతమైన యే యర్థమందు అర్థాంతము తోఁచును ఏది తెలియగా అంతయు నెలియ బడిన దగును. ఇది యట్లు తెలియ బడదు, కాన వాక్యార్థము అన్యమె యగును. కాన అర్థహీనమైన వాక్యార్థరూప వేదవాక్యము ప్రమాణము గాదు. గోవు, గుఱ్ఱము అన్నవి సామాన్య వాచకములు, తెల్లగోవు నల్ల గుఱ్ఱము ఇవి విశేష వాచకములు, గోవు, అశ్వము అనగా వ్యక్తియే గాని జాతి తోచదు. ఈ వాక్యార్థ తాత్పర్యమగును. ఇది పదార్థ జన్యము గాదు, అందుచేత పదార్థము వేఱు వాక్యార్థము వేఱు, అది పురుష కల్పితము కాన కృత్రిమము. కాన వైదికములు కూడ పురుష కృతములే గాన అవి ప్రమాణములు గావని పూర్వ పక్షము.

2వ మూ. తద్భూతానాం క్రియార్థేన సమామ్నాయో ఽర్థస్యతన్నిమిత్తత్వాత్.

అర్థస = వాక్యార్థ ప్రతీతిని, తన్నిమిత్తత్వాత్= పదార్థప్రతీతియె నిమిత్తము గల దగుటవలన, తద్భూతానాం= ఆ పదార్థము లందున్న యర్థములకు, క్రియార్థేన= క్రియావాచక పదముతో, సమామ్నాయః= చక్కగా పరస్పరాన్విత స్వార్థ బోధక రూపముగా ఉచ్చారణము సిద్ధమగుచున్నది.

సూ. పదార్థముల ప్రతీతిని బట్టియె వాక్యార్థమగు తాత్పర్యము గలుగును గాన ఆ పదార్థము లందున్న యర్థము క్రియా వాచక పదముతో పరస్పరాన్వయ బోధ కలుగును గావ నావేదవిధి వాక్యములు ప్రమాణమె.

వివ:- ఇదిసిద్ధాంత సూత్రము పదములచేఁ జెప్పబడిన పదార్థములే వాక్యార్థమును బోధించును. దానిని బోధించుటకు పదార్థములకంటే వేఱే యింకొక వ్యాపారము అక్కరలేదు. ఆ పదార్థములు వాక్యార్థమును బోధింప వన్నచో అపుడు ఆ పదార్థములను జెప్పుటయె వ్యర్థమగునుగదా వాక్యార్థ బోధక పదార్థ మూలకము. కాన వేద విధి వాక్యములు పురుష కల్పితములు గావు స్వభావ సిద్ధములె గాన అందుచేత స్వర్గకాముడు యజింప వలెను. ఇత్యాదులు ప్రమాణములే యని భావము.

26 మూ. లోకే సన్నియమాత్ ప్రయోగ సన్నికర్షస్యాత్.
లోకే=లోక వ్యవహారములో సన్నియమాత్ ఉన్న దానికే (ప్రసిద్ధ పద సన్నిధి అప్రసిద్ధార్థమును యపూర్వమైనను బోధించునుఅన్న దానికే) నియమ మండుటవలన, ప్రయోగ సంనికర్ష= వేదవాక్య ప్రగముల సంబంధము, స్యాత్= అగును.

సూ. లోక వ్యవహారములో పదార్థములను బట్టి వాక్యార్థ సంబంధము ఇట్లు గయిను చుండునను నిబంధనయుండును గాన వేదవాక్యము లందు వాని ప్రయోగముల సంబంధము గలుగును.

వివ:- ఇదియు సిద్ధాంత సూత్రమె. లోకములో పెద్దల వ్యవహారమును బట్టి పదములను బట్టి పదార్థములు వానినిబట్టి వాక్యార్థములు తెలిసి కొనునట్లే అగ్నిహోత్రం జుహులయాత్ స్వర్గకామఃస్వర్గము కోరువాడు అగ్నిహోత్రమును హోమము చేయవలయును ఇత్యాది వేద

వాక్యములందుఁ గూడ పదములను బట్టి పదార్థములు వానిని బట్టి అగ్ని హోత్రము హోమము చేయుట వలన స్వర్గము కలుగునను వాక్యార్థము కలుగును గాన అవి ప్రమాణమే లేయని సిద్ధాంతము. ప్రాచీన కాలము నుండి వేద రక్షకయి స్వర సహితముగా వేదములు గురు ముఖమునుండి శిష్యులు గ్రహించువారు. అట్లు మొదట గ్రహించిన పిదప వేదార్థ విచారము జరుపుటకి మీమాంస చెప్పఁ బడుచున్నది. పాఠకాదుల అలసత్వము వలన కాలక్రమమున వేద పాఠము అర్థ రహితముగాఁజేయఁబడి చివరకు అర్థ విచారణ లేకయే కేవల పాఠము చేత ఫలము సిద్ధించును. అర్థము తెలిసికొన నక్కరలేదు నను స్థితికి వచ్చినది. అందుచే వేదము అర్థమును బోధించునది! అనునది కరణము చెప్పవలసిన యవసరమేర్పడినది. నిరుక్తములో "స్థాణురయం భారహారః కిలాభూదధీత్యవేదం నవిజానాతి యోఽర్థం యోఽర్థజ్ఞ ఇత్ (= ఏన) సకలం భద్రమశ్నుతే" వేదమును జడవి యెవడు అర్థమును తెలిసి కొనడో వాడు కేవలము బరువు మోసెడి యెద్దె. అర్థమును తెలిసినవాడె సమస్త శుభములను పొందును. నాకమేతి జ్ఞాన విధూత పాప్మా అర్థము తెలిసినవాఁడె అర్థజ్ఞానముచే పాపమును క్షాళన చేసికొని స్వర్గమును పొందును. యద్గృహీత మవిజ్ఞాతం నిగదేనైవ శబ్ద్యతే గురు ముఖము నుండి వినబడియే వేదము గురు ముఖము నుండి అర్థపూర్వ కముగాఁ దెలియఁ బడదో అది పాఠమాత్రము చేతనే ఉచ్చరింప బడుచున్నది. అర్థపూర్వకముగాఁ దెలియ బడుటలేదు "అనగ్నా వివథమైధో న తజ్జ్వలతి కర్హిచిత్" (నిరుక్తం, అధ్యా: 6 పా, 19) కట్టె ఎండినదైనను నిప్పులేనిచోట వేయబడినప్పుడు అది ఏ మాత్రం మండదు. " పాఠ మాత్రి రతాన్ విహ్రిన్ వాఙ్మాత్రేవన నార్చ యేత్ అని అర్థము తెలిసికొన కుండఁ గేవల పాఠము చేయు విప్రులను మాటవేగూడ గార వింపరాదు అను వాక్యములు అర్థమునకున్న ప్రాధాన్యమును తెలుపునవిగా గ్రహింప వలయును.

యోహవా అవిదితార్షేయచ్ఛం దోదైవత బ్రాహ్మణే మంత్రేణ యాజయతి వాధ్యా యతివా స్థాణుం వార్ఛతి గర్తం వా పద్యతే పాపీయాన్ భవతి"

ఎవడైతే ఋషి దృష్టములైన మంత్రములు ఛందసు దేవతలు బ్రాహ్మణములు తెలియని మంత్రములతో యజ్ఞము చేయించునో చదివించునో వాడు స్థాణువు. గోతినిపొందును. పాపియనును. తాండవ తలవకారాది శాఖలు. ఏవం విదమేవ అధ్వర్యుం కుర్వీత నానేకం విదం ఏవం విదమేవ హోతారం కుర్వీతనానేవం విదం

ఏవం విదమేవ హోతారం కుర్వీత నానేవం విదం
ఏవం విదమే వోద్గాతారం కుర్వీత నానేవం విదం
ఏవం విదమేవ బ్రాహ్మణం కుర్వీతనానేవం విదం.

ఇట్లు వేదార్థము తెలిసిన అధ్వర్యునినె హోతను ఉద్గాతనే ఇట్లు తెలిసిన బ్రాహ్మణునే పెట్టుకొన వలయును. ఇట్లు తెలియని హోతను, ఉద్గాతను బ్రాహ్మణుని పెట్టుకొనరాడు" అని వాజసనేయశాఖలు. వీనినిబట్టి స్వాధ్యాయో అధ్యేతవ్య అనగా అర్థజ్ఞాన పూర్వకము వేదము గురువు దగ్గర నుండి చదవ వలయునని భావము.

8. వేదములు అపౌరుషేయములు అని చెలుపు సధికరణము.

27 మూ॥ వేదాంశ్చైకే సన్నికర్షం పురుషాఖ్యాঃ

పురుషాఖ్యాঃ= (వేదములలోని పురుషులపేర్లున్నవి. సన్నికర్షం= వారి సంబంధమును బట్టి ఏకే= కొందఱు దార్శనికులు. వేదానిచ= వేదములను కూడ (పురుషకల్పితములందురు.)

మూ॥ వేదములలో కాఠకము. కాలాపకం పైప్పలాదము మొదలగు పురుషులకు సంబంధించిన పేర్లున్నవి. కాన వారిని బట్టి వారి పిదప వ్యాయ బడినట్లు తోచుచు చున్నవి గాన వేదాలను పౌరుషేయములనుగా గొందఱు దార్శనికు లందురు.

వివ:- కఠశాఖీయులచే జెప బడినది కాఠకము. కలాపులకు సంబంధించినది కాలాపకము. పిప్పలాదుని బట్టి పైప్పలాదము అని పురుషులపేర్లు వేదములలో గనిపించు చున్నవి. మఱియు జనకునికి యజ్ఞవల్క్యుడు ధర్మములను జెప్పినట్లు మైత్రేయి, ఆత్రేయి, గార్గి

మొదలగు వారిని గూర్చిన కథలు పంభాషణములు కనిపించుచున్నవి. వీనిని బట్టి అ మనుష్యుల తరువాతనివి చెప్పబడియుండును గాఁబట్టి యివి ఎవరు కొందఱు పురుషులచేఁ జెప్ప బడిన వేదములు అందున్న విధి వాక్యములు. వ్యమాణములు గావని పూర్వపక్షి యాక్షేపము.

28 మూ. అనిత్య దర్శనాచ్చ.

అనిత్య= వేదములు అనిత్యములుగా దర్శనాత్చ= కనిపించుట వలనను

సూ. వేదము పుట్టి నట్లు గనిపించుటను బట్టి అవి అనిత్యములుగాఁ గని పించుట వలనను వేదములు పౌరుషేయములు గాన ప్రమాణములు గావు.

వివ:– తేభ్యస్తప్తేభ్యస్త్రయో వేదా అజాయంత(శ. కాం. 11.అ.ఖ. తపింప బడిన వాని నుండి మూఁడు వేదములు పుట్టెను, అవి పుట్టినట్లు గని పించుచున్నది. అదిగాక వేదార్థములు జనన మరణములుగల వారిని బట్టి చెప్ప బడినవి. బబరుః ప్రావహణి రకామయత కురువిందః ఔద్దాలకిరకామయత " ప్రవహణుని యవత్యమైన బబరుడు కోరెను. ఉద్దాలకుని కొడుకైన కురువిందుడు వలికెను. మొదలగు వానిలోగల పురుషవాక్యములను బట్టి అవి వారి తరువాత ప్రాయ బడినవి. అంతకుమునుపులేవుగాన అవి యనిత్యములుగ గనిపించు చున్నవిగావ వేదములు అప్రమాణము లని భావము.

29 మూ. ఉక్తం తు శబ్ద పూర్వత్వం.

శబ్ద పూర్వత్వం=శబ్దము అదివఱకే యున్నదను విషయము, తు=అయితే ఉక్తం= ఇది వఱకే చెప్ప బడినది.

సూ. ఇది వఱకున్న శబ్దమె అధ్యయము చేయువారు తమ తమ గురువుల దగ్గరఁ జదువుచుండుట చేతను శబ్దము నిత్యమె శ్రుతి యందు చెప్ప బడుటను శబ్దము నిత్యము. (చూ. 28 సూత్రము)

30 సూ. ఆఖ్యా ప్రవచనాత్

ప్రవచనాత్=వ్యపదేశంచే జదువుటను బట్టి ఆఖ్యా=కాఠకాది నామములు గలిగినవి.

సూ. వ్యపదేశం జదువుటను ఆ పేరులు వచ్చినవి.

వివ:- వైశంపాయనుడు సర్వశాఖలను జదివెను. కఠుడైతే ఒక శాఖనే చదివెను. బహుశాఖలను జదివిననారి దగ్గఱ ఒకశాఖను జదివిన వాడు ఇంకొక శాఖను జదువు చున్నాడను విషయమును దెలుపుటకై ఆనామములు చెప్ప బడినవని భావము. ఇది సిద్ధాంత సూత్రము.

30 మూ. పరంతు శ్రుతి సామాన్యం.

పరంతు= కాని అపురుష నామములు, శ్రుతి సామాన్యం శ్రుతి సామాన్యములు చెప్పునవి.

వివ:- పూర్వము ఉదాహరించిన వానిలో ప్రవాహణుడను వాని యొక్క కొడుకు పైవాహణి అని యర్థము కాదు. అటువంటి పురుషులు ప్రసిద్ధులు గారు. ప్రకృష్టము వహించునది ప్రవాహణము వాయువు. దానికి సంబంధించిన కర్త ప్రావాహణి ఎవరు ప్రవహింపఁ జేయునోవారు పైవాహణి అని సామాన్యార్థకముగాని పురుష వాచకముగాదు. బబరుడు అన్నది గూడ శబ్దాను కరణము కనక ఈ పేరులు నిత్యమైన పేర్లనే చెప్పు చున్నవి. కాని అనిత్యులైన పురుషులను గాదు. ఇట్లే కానికాది విషయములను గురించియని తెలిసి కొనవలయును. మఱియు శ్రుతి చెప్పుచున్నపుడు ఏదో ప్రసిద్ధ పురుషులనుగాక మనఃకల్పిత నామములను సామాన్యులను తెలుపుటకుఁ జెప్పనగునియు గ్రహింప దగును, కాన వేదములు అపౌరుషేయములు నిత్యములని సిద్ధాంతములని సిద్ధాంతము,

31 మూ. కృతే వా వినియోగః స్యాత్ కర్మణః సంబంధాత్

కృతేవా= కర్మయందుగాని, వినియోగః స్యాత్= ప్రయోగింపఁబడిన దగును. కర్మణః=కర్మయొక్క సంబధాత్=ప్రశంసాది సంబంధమునుబట్టి

సూ. కర్మ ప్రశంస యొక్క సంబంధమును బట్టి కర్మ యందు వాని వాని వినియోగము చేయబడి యుండును.

వివ :- వనస్పతయఃసత్రిమాసత, నర్వాఃసత్రమాసత వనస్పతులు (చెట్లు) యజ్ఞము లోనికివచ్చినవి నర్వములు యజ్ఞమునుపాసించినవి. అను వేదములలో జడములైన చెట్లు పాములు ఉపాసించిన వనుటపిచ్చవాని వాక్యములవలె నున్నవి. చెట్లు పాములు యజ్ఞము చూచుటకు ఎట్లు వచ్చును అనునవి ఎట్లు సంబంధించును. అని యాక్షేపణరాగా ఇట్లు సమాధానము చెప్పబడుచున్నది. యజ్ఞములకు విధ్వంసులేగాదు చెట్లు పాములు గూడ జడములైనవి యుపాసించిన వని చెప్పుటచే చెట్లు పాములె ఉపాసించి ఫలము పొందుచుండగా ఇంక విధ్వంసులు ఉపాసించి ఎట్లు ఫలము పొందరు. అని ప్రశంసా పరముగాఁ జెప్పబడినది గాన అవి ఉన్మత్త ప్రలాపములు గావు ప్రమాణములే అని భావము. అనాది నిధనావేదవాగుత్పత్తి స్థితి స్వయంభువా ఆద్యంతములులేని వేదవాక్కు స్వయం భువుచే ప్రకటింపబడినది స్వయంభూరేష భగవాన్ వేదోగీతఃస్వయంభువా శివాద్యా ఋషి పర్యంతా స్మర్తరో అన్యన కారకాఃఇత్యాదులు స్మృతులు. ఈ భగవంతుడు స్వయంభువు. భగవంతుడైన స్వయంభువుచేత వేద పాడ బడినది శివుడు మొదలు ఋషులువరకు ఈ వేదములను స్మరించి చెప్పినవారు చేసినవారుకారు ఇత్యాదులు స్మృతులు.

చర్ల వంశవేంకమ నారాయణ శాస్త్రుల తనయుడగు చర్ల గణపతి శాస్త్రిచే అనువదింప బడిన జైమిని పూర్వ మీమాంస యందు
ప్రథమాధ్యాయమున మొదటి పాదము

ఇంక

మొదటి అధ్యాయమున- రెండవ పాదము

1. అర్థ వాదము ప్రమాణములని చెప్పునధికరణము

22 మూ. ఆమ్నాయస్య క్రియార్థత్వా దానర్థక్యమత దర్థానాం తస్మాదనిత్య ముచ్యతే,

ఆమ్నా యస్య= వేదవిధి వాక్యములు, క్రియార్థత్వాత్= ఇష్టా నిష్టాది సాధక ప్రవృత్తిని పుట్టించు క్రియలే ప్రయోజనములు గల వగుట వలన,

అతదర్థానాం= అట్టి యర్థములను జెప్పని యర్థవానములకు అనర్థక్యము= సార్థకత్వములేదు. అందువల్ల స్మాత్= అనిత్యము=అట్టివాక్యమ్ము అనిత్యము అపరిమాణమని, ఉచ్యతే= చెప్ప బడు చున్నది.

సూ. వేదములు ఇష్ట ప్రవృత్తిని అనిష్ట నివృత్తిని దెలుపు క్రియలే ప్రయోజనముగా గలవి కాన ఆ యర్థమును దెల్పని యర్థవాదములు, అనర్థకములు గాన అవి అనిత్యములు అపరిమాణములని చెప్పనగును.

వివ:- ఇది పూర్వ పక్షసూత్రము. "సోఽరో దీద్యదరోదీత్త ద్రుద్ర న్యరుదద్గిత్వం" (తై. సం. 1. 5. 1) అతడు ఏడ్చెనుగాన అతనికి రుదగ్ని త్వము గలిగెను. ప్రజాపతి రాత్మనో పపాము దక్షదత్ (తై సం 2-11-1) ప్రజావతి తనవపను బైకిఁ దీసెను. దేవా వైదేవ యజన మధ్యన సాయ దిశో న ప్రాజనన్ (తై. సం. 6. 1. 5) దేవతలు దేవ యజ్ఞము చేసి దిక్కులను ఎఱుగరు. "ఈ వాక్యములు ఏ ధర్మమును బోధించు చున్నవి. పోనీ పైవానిని బట్టి రుద్రుని వలె తాను ఏడ్వవలెను. దేవతల వలె ఇతరులను దిక్కులను ఎఱుగరాదు. అను అర్థములను కల్పింపరాదు గదా. కనుక పైవాక్యములు అనర్థకములు. కనుక ఇవి నిత్యధర్మ విషయములుగావు. అనిత్యములు. అవి యపరిమాణములని పూర్వపక్షి యాక్షేపము.

॥ సూ. శాస్త్ర దృష్ట విరోధాచ్చ - 2

శాస్త్ర దృష్ట = శాస్త్రముతోను, దృష్టమైన ప్రత్యక్షముతోను శాస్త్ర దృష్టము తోను, విరోధాత్చ= విరోధము ఉండుట వలనను.

సూ. శాస్త్రముతోను ప్రత్యక్షానుభవమును శాస్త్రదృష్ట విషయముల తోను విరోధము ఉండుట వలననూ వేదవాక్యములు పరిమాణములుగావు.

వివ:- ఇదియు పూర్వ పక్షసూత్రము. "స్తేనం మనఃఅనృత వాధినీవాక్" మనస్సుదొంగ, వాక్కు అనృతము పలుకునది అను వాక్కులో 'నా నృతం వదేత్' అనృతము పలుకరాదు అను శాస్త్ర విషయములతో విరోధించు చున్నవి. పై వాక్కులవలన దొంగతనము వేయవలయును. అసత్యము పలుక వలయునని చెప్పరాదుగదా. కనుక ఇవి

ధర్మములు ప్రమాణములు గావు. నచైతద్విద్మో బ్రాహ్మణావాస్మో అబ్రాహ్మణాః మేము బ్రాహ్మణులమో అబ్రాహ్మణులమో ఈ సంగతి మాకు దెలియదు. అను వాక్యములు బ్రాహ్మణ్య నిర్ణయమును దెలుపనట్టి "విశుద్ధులగు మాతా పితరుల వలనఁ గలిగిన వారు బ్రాహ్మణులు అను ప్రత్యక్షాను భవమునకు విరుద్ధముగా నున్నవి. మఱియు తస్మాద్ ధూమ ఏవ అగ్నేర్దివా దదృశే నార్చిః తస్మా దర్చిరే వాగ్నేర్నక్తం దదృశేవ ధూమః" కనుక అగ్ని ధూమమె పగలు కనిపించును జ్వాలకనిపించుట లేదు. కనుక అగ్ని జ్వాలయె రాత్రి కనిపించును పొగకనిపించదు.

ACC NO. 30471

అస్మాల్లోకా దుత్క్రమ్య అగ్నిం రాదిత్యం గతః రాత్రౌ అదిత్యస్తం" ఈ లోకమునుండి పైకి పెడలి అగ్ని సూర్యుని పొందెను. రాత్రియందు సూర్యుడు అ యగ్నిని పొందెను. "ఇత్యాది విషయ వ్యత్యక్షానుభవము నకు విరుద్ధములుగా నున్నవి. కొహి తద్వేదయ దృషిమనలోకే అస్మి ఆ లోకము లో ఏది యున్నదో అది ఎవడెఱుగును. అను వాక్యము "స్వర్గ కామోయజేత" స్వర్గము కోరువాడు యజ్ఞము చేయవలయును. అను శాస్త్రమందు దృష్టమగు విషయముతో విరోధించు చున్నది. కనుక ఇట్లు మూడు విధములుగా వేద వాక్యములు విరుద్ధముగా నున్నవి. గాన అవి అపౌరుషేయములని పూర్వపక్షి యాక్షేపము. 181.48 GAN

14 మూ. తథా ఫలాభావాచ్చ. ?

తథా= అట్లే, ఫలాభావాత్చ= ఫలము లేకపోవుట వలనను

సూ. అట్లే వేద వాక్యాదులవల్ల జెప్పబడిన ఫలమును కనిపింపక పోసుటవలనను వేదవాక్యములు ప్రమాణములుగావు. 20:00

వివ:- గర్గత్రిరాత్ర బ్రాహ్మణ ప్రతరణములో "శోభతే అన్యముఖం య ఏవం వేద" ఎవడిట్లు ఎరుగువో వాని ముఖము శోభించును." అని చెప్ప బడినది. అది తెల్పిన వాని ముఖముఅప్పటికప్పుడు మనఃక్షోభచే ముఖము శోభించుబలేదు. పైగా పద పదార్థములను సంగ్రహించుటలోఁ గలుగు మనఃక్షోభ చేత ముఖ శోభ కలుగునందమా అందులో ప్రమా ణము లేదు ఈ విధముగా వేదములోఁ జెప్పబడిన వాక్యములకు ఫలము గలుగుటలేదుగాన అవి యప్రమాణములని పూర్వపక్షియాక్షేపము.

3వ మూ. అన్యా నర్థాక్యాత్. 4
అన్య= ఇతర వేద వాక్యములకు అనర్థక్యాత్= =అనర్థకత్వము గలుగుట వలన.

మూ. కొన్ని వేద వాక్యముల వల్లనే సర్వకామములు సిద్ధించు చుండగా ఇతర ఫలములనుజెప్పు వేదవాక్యములు అనర్థకములగు చున్నవి కాన అనర్థకములగు వేద వాక్యములు ప్రమాణము గావు.

వివ:- "పూర్ణా హుత్యాసర్వాన్‌కామా నవాప్నోత్" పూర్ణాహుతి చేతనే సర్వకామములు సిద్ధించు చున్నపుడు ఇంక "పశుబంధయాజీ సర్వాంల్లోకా నభిజయతి, తరతి మృత్యుం, తరతిబ్రహ్మ హత్యాంయో అశ్వమేధే నయ జతే య ఉచైనమేవంవేద" పశుబంధ యజ్ఞము చేసినపుడు సర్వలోక ములను పొందును. మృత్యువును దాటును, ఎవడశ్వమేధ యాగము చేయునో వాడు బ్రహ్మహత్యా పాపమును దాటును ఎవడట్లు తెలియునో వాడును ఆ ఫలములను పొందును. ఇత్యాది వేద విధుల వలనఁ బ్రయో జనమేమి. పోనీ ఇవి ఫలదాయకములందమా పూర్వవాక్యము ల వశ్యక తలేదు. ఇట్లొకటి యావశ్యక మన్నచో నింకొకటి యనర్థక మగును,కాన వేద వాక్యములు అప్రమాణమని పూర్వపక్షి యాక్షేపము.

18 మూ. అభాగి ప్రతిషేధాచ్చ ని
అభాగి= అవ్యవసర భాగములు గలవానిని. ప్రతిషేధాత్ చ= నిషేధించుట వలనను,

మూ. నిషేధింప నవసరము లేని భాగము లను నిషేధించుట వలనను వేదవాక్యములు ప్రమాణము గావు.

వివ:- "న పృథివ్యామగ్నిం శ్చేత వ్యో నాంతరిక్షే, నదివి" భూమి యందు అగ్ని చయనము చేయఁ దగదు. అంతరిక్షమునగాని దినమున గాని అగ్ని చయనము చేయఁ దగదని నిషేధింప నవసరము లేదు. భూమి యందు అగ్ని చయనము చేయఁ దగుము గాన దానిని నిషేధింపఁ బడదు. అంత రిక్షమున దినమున నగ్ని చయనము ప్రతిషేధింప నవసరము అక్కడ ఎట్లును అగ్ని చయనము చేయరు, కాన ఎట్లును నిషేధింప నక్కరలేదు, కాన ఈ వాక్యములు ప్రమాణములు గావని భావము.

27 మూ. అనిత్య సంయోగాచ్చ. 6

అనిత్య సంయోగాత్ చ=అనిత్యులగు పురుషుల సంబంధమును బట్టియును.

సూ. జనన మరణములు గలిగి యనిత్యులగు పురుష సంబంధ మును బట్టి ఆ వేద వాక్యములు ప్రమాణములుగావు.

వివ:- ఈ విషయము ఇది వరకె వ్యాపింప బడినవి.

(చూ. 1 అధ్యా. 1పా. 18 సూత్రము.)

28 మూ. విధినా త్వేక వాక్యత్వాత్ స్తుత్యర్థేన విధీనాంస్యుః 7

విధీనాం= విధివాక్యము లకు, స్తుత్యర్థేన= స్తుతి కొఱకైన, విధినాతు= విధి వాక్యముతో నైతే ఏకవాక్యత్వాత్= సమానముగా నన్వయించు నొకే వాక్య మగుటవలన స్యుఃఅర్థ వాదములు ప్రమాణములగును.

మా. విధింప దగిన విషయములు గల వాయు దేవతాదుల స్తుతి రూపార్థము నపేక్షించిన యర్థవాదములు విధివాక్యముతో అన్వయించి యేక వాక్యముగా నుండుట వలన ప్రమాణములు.

వివ:. వాయుర్వై క్షేపిష్ఠా దేవతా (తై. 2. 1. 1.) వాయువు క్షిప్ర ముగాఁ బోవుదేవత ఆనెడి యర్థవాదమునకు భూతికామఃవాయవ్యం శ్వేత మాం భేత (తై. 2. 1. 1) ఐశ్వర్యము కోరువాడు వాయు దేవతాకమైన శ్వేతమును ఆలంభనము చేయవలయును. అను విధివాక్యము నపేక్షించి దానితో నేకవాక్యత యుండుట వలన ఇతి యర్థవాదములు ప్రమాణము లని భావము. "వాయువు క్షిప్రముగాఁ బోవుదేవత" అనుచోట క్రియ లేనైతే తోచుటలేదు. క్రియకు సంబంధించినదియును తోచుటలేదు. అయి నను శ్వేతము నాలంభనము చేయవలయును. అను విధి నుద్దేశించి ఏక వాక్యమగుట వలన ప్రమాణము ఐశ్వర్యము కోరువాడు అన్నంత వఱకు విధి నుద్దేశించిన వాక్యము. వాయువు క్షిప్రముగాఁ బోవుదేవత అన్నది దానితో నేకవాక్యమైనది. పదములు ఆకాంక్షతోఁ గూడినవిగనుక స్తుతికి ఏక వాక్యత గలుగును. ఐశ్వర్యము గోరువాడు ఆలంభనము చేయవల యును. ఎందువల్లననగా వాయువు క్షిప్రముగాఁ బోవు దేవత గనుక, అని యీ విధముగా నన్వయము గ్రహింప వలయును. ఇట్లు ప్రస్తుతవాక్య

ర్థమును పూర్తిచేయుటలో అర్థ వాదములు సహాయపడును. గాన అవియు ప్రమాణములని తెలియునది.

౫౫ మూ. తుల్యంచ సాంప్రదాయికం. ౪

సాంప్రదాయికం =గురు ముఖము ద్వారా పంప్రదాయ సిద్ధముగా అధ్యయనముచేయుట తుల్యంచ= విధివాక్యములకు అర్థవాదములకు తుల్యము గూడ.

సూ. గురు పంప్రదాయ సిద్ధముగా విధి వాక్యములు అధ్యయనము చేసినట్లే అర్థవాదములుగూడ అధ్యయనము చేయబడు చున్నవి గాన అవియు అపౌరుషేయములే గాన ప్రమాణములె.

వివ:- ఏవి చదువ వచ్చునో ఏవి చదువరాదో గురుపరం పరద్వారా పంప్రదాయ సిద్ధముగాఁ జనువఁ బడుచున్నవి గాన అవి ప్రమాదములు గావని భావము.

40 మూ. అపాప్తాప్తానువ బత్తిః ప్రయోగే విరోధః స్యాచ్చ బ్దార్థ స్త్వప్రయోగభూతస్త స్మాదువపద్యేత. ౯

ఆనువత్తిః= వాక్యార్థము సరిపడక పోవుట, ఆపాప్తాప్తాచ=పొందఁ బడఁదు గూడ, పయోగే=ప్రయోగించి నవ్వుడైతే, విరోధఃస్యాత= విరోధమగును. శబ్దార్థతు=శబ్దముల యర్థమైతే అష్టయోగభూతః= ప్రయోగించ బడునది గానిది. తస్మాత్=అందువలన ఉపపద్యేత=సరిపడును.

సూ. 'మనస్సుదొంగ వాక్కు అనృతము పలుకునది' ఇత్యాదులు సరిపడనివిగావు. మనస్సు దొంగవలెఁ బ్రవర్తింపవలెను వాక్కు అనృతము పలుకవలెను. అని విధానమును ప్రయోగించిన యెడల అనృతము పలుకవలెను. ఇత్యాది శాస్త్ర వచనములకు విరోధము గలుగును గాని కేవలము దొంగ మనస్సు వాక్కు అనృతము పలుకునది శబ్దార్థమఁ దెలిసి కొన్నందు వలన అట్లు చేయవలయునని ప్రయోగించఁ బడుటలేదుగదా కాన ఆవాక్యములు సరిపడును గాన అవియు ప్రమాణములె.

వివ:- మనస్సు దొంగగా ఉండ వచ్చును. వాక్కు అప్పుడప్పుడు ఆశాదులచే అనృతము పలుకును. వస్తుస్థితిని చెప్పుచున్నది. చెప్ప అట్లుండరాదు అని చెప్పుచున్నది. ఇది పలులో శాస్త్ర దృష్టి విరోధాత్

22 సూ. అనుచోటఁ జెప్పబడిన దోషము ప్రవర్తింపదని భావము.

41 మూ. గుణ వాదస్తు. 10

గుణ వాదఃతు= విధింపదగినవాని గుణముల కథనమైతే చెప్పుకొన వలయును.

సూ. విధేయముల కాధారమైన వాని స్తుతిగూడ విధేయముల గుణములను జెప్పుటయె.

వివ:_ "వేతన శాఖ యాచావకాభిశ్చాగ్నిం వికర్షతి"
(తై. సం. ప్. 4. 4.)

వ్రీబ్బలి కొమ్మ చేతను నాచు చేత అగ్నిం లాగుచున్నాడు. అనుచోట వ్రీబ్బలి కొమ్మకును నాచుకును నీళ్ళు కారణముగనుక వానియందలి గుణ సామ్యమును బట్టి కారణ గుణములు కార్యములను ప్రారంభింపఁ జేయును. అను న్యాయముచేఁగార్యముగు వ్రీబ్బలి కొమ్మ నాచులందుఁ గూడ "అపో వై శాంతాఃఁ" నీళ్ళు శాంతమైనవన్న గుణములు ఉన్న సంగతి తెలియు చున్నది కాన జలస్తుతిని బట్టి వ్రబ్బలి చెట్లు నాచు స్తుతింపబడుచున్న వి సో అరోదీద్య దరోదీత్తద్రుద్రస్యరుద్రత్వం" అతడుఏడ్చెను అతడు ఎందు వల్ల ఏడ్చెనో అంద వల్ల రుద్రునికి రుదిత్వము గలిగెను. అనునిదిబర్హిషి రజతం దద్యాత్త పూ అస్య సంవత్సరాద్ధ్రహే రోదనం భవేత్" ఎవడు బర్హిస్సు రజము ఇచ్చునో వాని యింటిలో సంవత్సరము దాక ఏడ్పు అగును. అనుదానితో గత సంబంధము సఃఁ= అతడు. యఃఁ= ఎవడు అను దానిని పరామర్శించు చున్నది. అందుచే బర్హిస్సునందు రజతము వేయ రాదు. రోదనము వలనఁ బుట్టిన రజతము.ను బర్హిస్సునందు వేసిన వానికి రోదనము కలుగును. అని ఇందు నింద గొణముగాఁ దోచుచున్నది. కన్నీరు తెల్లగా నుండును. కాన ఈకన్నీరు గట్టిపడినచో రజిత సదృశ మగును. అని యూహించి రోదనము వలనఁ బుట్టిన రజతమునకు నింద. వర్ణ సారూప్యమును బట్టి నింద రజతము అశ్రువులందుఁ బుట్టక పోయినను అశ్రువులందుఁ బుట్టెనటెము. ధనత్యాగముచేత దుఃఖము గలుగును. ఆత్యం తౌదార్యము గల యజమానుని యింటిలోని వారుగూడ ధనత్యాగముచే బాధ పడుదురు. అందు రాజ్యము కలుగును. అని రోదనము చెప్పబడి

నది. ఇట్లే ప్రజాపతి రాత్ర్యా నోన పాము దక్షిదత్ ప్రజాపతి తనవపను సైకిం దీసెను. అను దీనినిబట్టి ప్రజాపతి తన వపను ఖండించికూడ విశేష ప్రయోజనను కోసము కర్మలు చేయబడినవి. అటువంటప్పుడు ఇంక బాహ్య ధన త్యాగము చేత నెందుకు కర్మలు చేయబడరాదు. అని స్తుతికై చెప్పబడెను. ప్రజాపతి వపను ఖండింపక పోయినను స్తుతికోసము కర్మలకై ఎంత పనిసె నను చేయవలయును. అని చెప్పుటకని తెలియునది లేక యీ క్రింది విధముగా సైనం జెప్పవచ్చును. ప్రజాపతి యనగా వాయువు అకాశము =డిత్యుడని యర్థము. వప యనగా వృష్టి వాయువు ఽశ్మ. వీనిని వైద్యుతము ఆర్చీపము లౌకికము అయిన అగ్నిలో వేయగా అనాది బీజము అన్నము గలుగును. అని దానిని (ఆలభ్య) పొందివపు స్థలు సంతానము పొందుచున్నవి గౌణార్థము. ఆదిత్యఃపాయణీ యశ్చరుఃఆదిత్య ఉదయ నీశ్చరుఃఆదిత్యుడు పాయనీయమైన చరువు అను దానికి "దేవావై దేవయజన మధ్యవసాయ ఽశోన ప్రాజానన్" దేవతలు దేవ యాగము చేసి చిక్కిల నెఱుగరు అన్నది అర్థ వాదము ఆదిత్యరూప చరువు సర్వ వ్యామోహమును నశింప జేయుచున్నది. ఇంక దిగ్వ్యామోహము సంగతి చెప్పనేలయని స్తుతిగా నెఱుగవలయును. కాన దేవతలకే వ్యామోహము గలుగుచుండ మనలెక్కయేమి కానిఆదిత్యుడు అ వ్యామోహమునుగూడం బోగొట్టును. అని స్తుతి పరముగా దానిని గ్రహింప వలయును. కాని అవి అనిత్యములు అపరిమాణములు అని యనరాదని భావము.

42 మూ. రూపాత్ పాయాత. 11

రూపాత్= రూపమును బట్టి, ప్రాయాత్= తఱచుగా నుండుటనుబట్టి

సూ. రూపమును బట్టి, తఱచుగా నుండుటను బట్టి అట్లు చెప్పబడెను గాన అవి యప్రమాణములు గావు.

వివ:- హిరణ్యం హస్తే భవతి అధ గృహాతి"
బంగారము చేతిలో నుండును. మఱి దాని గ్రహించును అను విధివాక్యము ఱగ్గఱ నుండుబచే "స్తేనం మన " మనస్సు దొంగ " అనుదానికి దొంగ పరిచచ్చన్న రూపముగా నుధిడును. అట్లే మనస్సు పరిచ్చన్న రూప

ముగా నుండును. అట్లే మనస్సు ప్రవచ్ఛన్న రూపముగా నుండి దొంగ కావచ్చును. గనుక జాగ్రత్తగా మనస్సును సరిగా నుంచుకొన వలయు నని స్తుతికొఱకుఁ జెప్పఁబడెను. "పాాయేణ అనృత వాగిత్వాత్ పుంసాం" తఱుచుగా మనస్సులు అనృత వాదులుగా నుందురుగాన 'అనృత వాది వాక్' వాక్కు తఱచుగా అనృతము చెప్పునదిగా నుండును. అను పాాయ కార్థముగాఁ జెప్ప బడినది. నీవు వాక్కును సరిగా నుంచుకొనుము. అని స్తుతికొఱకు చెప్ప బడినది గాన ఇదివఱకుఁ జెప్పిన దోషములు పట్టవు. కాన పై వాక్యములు ప్రమాణములె యని భావము.

43 మూ. చూర భూ యస్త్వాత్. 12
దూర భూ యస్త్వాత్=దూరము ఎక్కువగా నుండుటవల్ల.

సూ. దూరము ఎక్కువగా నుండుటవల్లఁ బగలు పొగయే కనిపించు చున్నదని జ్వాల కనిపించుట లేదని చెప్పబడెను.

వివ:_ "అగ్ని ర్జ్యోతి, ర్జ్యోతిరగ్ని స్స్వాహేతి సాయం జుహోతి" అగ్ని జ్యోతియే, జ్యోతి అగ్నియె. స్వాహాఅని సాయంకాలము హోమము చేయు చున్నాడు, ఇత్యాది మంత్ర విధికి దగ్గఱగా అర్థవాద రూపము గాతస్మాద్ధూమ ఏ వాగ్నే ర్దివా దదృశేనాగ్నిః" కనుక పగలు అగ్ని నుండి పొగయె కనిపించుచున్నది. అగ్ని కనిపించుట లేదు. అని చెప్ప బడినది. ఇది పత్యక్ష విరోధము గాదు. దూరము ఎక్కువగా నుండుట వల్ల పొగయే గాని అగ్ని కనిపించుట లేదని చెప్పబడెను గాన ఇక్కడ ప్రత్యక్ష విరోధము లేదుగాన ఇదియు ప్రమాణమే.

44 మూ. అపరాధాత్ కర్తుశ్చ పుత్ర దర్శనం. 13
అపరాధా= స్త్రీయొక్క అపరాధము వలన కర్తుః చ= కన్నవానికె, పుత్ర దర్శనము కలుగు చున్నది.

సూ. వ్యభిచారిణీ యొక్క యపరాధమువల్ల అ కన్నవానికె వీఁడు నా పుత్రుఁడని దర్శన మగుచున్నది.

వివ:_ "ప్రవరే వ్యవియమాగే దేవాః పితరః ఇతి బ్రూయాత్" గోత్రప్రవర వఱఁపఁ బడుచుండగా దేవతలే తల్లి దండ్రులు అని చెప్పవల

యును. "అని విధి వాక్యము" దగ్గఱ న చైత ద్విద్మో వయమ బ్రాహ్మణా బ్రాహ్మణావా" మేము బ్రాహ్మణులమో అబ్రాహ్మణులమో ఈ సంగతి ఎఱుగము అను నర్థ వాదములో స్త్రీకే మే మెవరమో తెలియును మాకెట్లు తెలియును. పురుషునికిఁ గూడఁ దెలియదు, ఆ స్త్రీ వ్యభిచారిణి యైనచో పురుషునికిగూడ ఆ కొడుకు ఎవరి కొడుకో తెలియదుగదా. మేము బ్రాహ్మణులమో కామో అన్నచో మాకుతెలియ దనఁగా, సంగతి తల్లి కే తెలియ వలయును. మాకు తెలిసికొన శక్యము కానిది. అన్న దానితాత్పర్యము, పరానుమంత్రణముచేత అబ్రాహ్మణుడుగూడ బ్రాహ్మణుడగును. అని స్తుతి వరముగా గ్రహింప వలెను. గాన ఇది అప్రామాణము గాదు ఇది ప్రత్యక్ష విరుద్ధమను దోషమునకు సమాధాన రూపఖండనము.

45 మూ. ఆ కాలికేప్సా. 14

ఆకాలిక= తాత్కాలిక సుఖమందు, ఈప్సా= కోరిక.

మూ. తాత్కాలిక సుఖేచ్ఛ కలుగు చున్నది.

వివ:- "కోహి తద్వేద యద్య ముష్మిన్ లోకేఽ స్తి వానవా ఇతి" ఆ లోకమందు స్వర్గమున్నదో లేదో యెవడెఱుగును. ఇప్పుడైతే పొగ ముఖమందుఁ బ్రవేశించినచో వెంటనే మరణము సంభవించును గదా. కాన పొగ పోవుటకై నాల్గు దిక్కులందు ద్వారములు చేయుచున్నాడు. అను నర్థవాదము లోని స్వర్గమున్నదో లేదోయను సంశయము "జ్యోతిష్టోమేన స్వర్గ కామోయజేత్" స్వర్గము కోరువాడు జ్యోతిష్టోమము చేత యాగము చేయ వలయును అను దానిలోఁ జెప్పబడిన స్వర్గవిధానమునకు విరుద్ధము. ఒకచోట స్వర్గమున్నదని చెప్పి మఱొక చోట స్వర్గమున్నదో లేదోయని సంశయము చెప్పబడుట చేత ఆ రెండింటికి విరోధము గనబడుచున్నదని శంకింపఁగా తత్కాలసుఖప్రాప్తి యందలి కోరికచేఁ గాలాంతరమునఁగాఁబోవు స్వర్గమునుగూర్చిన సంశయాత్మనినిందచే ద్యోతము చుట యావశ్యకమని ఆవాక్యము స్తుతికై చెప్పబడినదిగాన విరోధము లేదు.

46 మూ. విద్యా ప్రశంసా. 15.

విద్యా= విద్యచే, ప్రశంసా= గర్భతిరాత్రాది ప్రశంస చేయబడు చున్నది.

సూ. జ్ఞానముచే గర్గ త్రిరాత్రాది ప్రశంస చేయబడు చున్నతిగా ఫలము లేదనరాదు.

వివ:– "శోభతేఽస్య ముఖం ఏవం వేద" ఎవడిట్లు ఎఱుగునో వీని ముఖము శోభించు చున్నది. ఇట గర్గ త్రిరాత్రము తెలిసి నంతనే ముఖ ము శోభిల్లు చున్నదే ఇంక దాని ననుష్ఠించినచో నింకెంత ఫలము గలు గునో కదా అని విద్యా ప్రశంస చేయబడు చున్నది, కులే సంతతా ధ్యయన శ్రవణాన్మేధావీ జాయతే" కులమందు సంతతము అధ్యయన శ్రవణము వలన మేధావి పుట్టును. అను జానిని బట్టి అతడు ప్రతి గృహ ము న అన్నము లభించుటయే గాదు. మహాగౌరవము అంతటఁ గలుగునని ప్రశంస చేయ బడు చున్నది గాన ఫలము లేదనరాదని భావము.

47 సూ. సర్వ్య త్వ మా ధారికం. 16

సర్వత్వం= సర్వము సిద్ధించువనుట. ఆధారికం= ప్రకృతజ్ఞా ధారమును బట్టి బోధచారికముగ చెప్పబడినది.

సూ. సర్వకామములు సిద్ధించు నిత్యాది వాక్యములు ప్రకృత ప్రకరణములోని కామములు సిద్ధించు ననుటలో వానికిఁ దాత్పర్యముగాని యితరములు సిద్ధింపవని గాదు.

వివ:– "పూర్ణహుత్యా సర్వాన కామాన వాప్నోతి" పూర్ణాహుతి చేత సర్వ కామములను పొందును. అన్న వాక్యములు పూర్ణాహుతిచే తప్పక అన్నియు సిద్ధి చు ననుటలో పూర్ణాహుతి జేయనిచో క్రతు ఫలము సిద్ధింప దనుటలోను తాత్పర్యము. "పశుబంధ యాజీ సర్వాం ల్లోకానభి జయతి తరతి మృత్యుం తరతి బ్రహ్మ హత్యాం యో అశ్వమేధేన యజతే" పశు బంధ యాగమ్ము చేసినవాడు సర్వ లోకములను జయించును. అశ్వమేధ యాగము చేసిన వాడు మృత్యువును దాటును అన్నవి వ్యర్థ మనవసర మనుటలో తాత్పర్యము గాదు. అక్కడ అన్ని సిద్ధించును. ఇక్కడ ఇవి సిద్ధించునని భావము. సర్వే బ్రాహ్మణాభోజయిత్వాఃబ్రాహ్మణులందఱు భోజనము పెట్టఁ దగినవారు. అన్న దానకి ఇంటికి వచ్చిన వారికందఱకుఁ బెట్టి తీరవలయు ననన్న దానిలో తాత్పర్యముగాన ధోషము లేదు.

48 మూ. ఫలస్య కర్మ నిష్పత్తే స్తేషాం లోకవత్ పరిమాణతః ఫల విశేషః స్యాత్. 17.

ఫలస్య= ఫలము, కర్మ నిష్పత్తేః= కర్మవలనఁ బుట్టునుగాన, తేషాం= ఆ ఫలములకు, లోకవత్= లోకమందువలె పరిమాణతః= వాని ఎక్కువ తక్కువ ఫల పరిణామమును బట్టి ఫల విశేషః స్యాత్= ఫల విశేషము కలుగును.

సూ. కర్మల వల్ల ఫలములు కలుగును గాన వాఁకి లోకములోవలె వాని హెచ్చు తగ్గుదలలను బట్టి ఫలములు ఎక్కువ తక్కువలు గలుగును.

వివ:- లోకమందు ఎక్కువ పనిచేసిన ఎక్కువపొమ్ము తక్కువచేసిన తక్కువ పొమ్ము లభించునట్లు పూర్ణాహుతి చేసిన తక్కువ కాలమే యనుభవింపఁ దగిన స్వర్గఫలమును జ్యోతిష్టోమముతోఁ గూడఁ జేసినచోఁ జిర కాలము అనుభవింపఁ దగిన దగును. అను విషయము దెలుపుటకు అట్లు చెప్ప బడినది. కాన అది వ్యర్థముగాదని భావము. వశు బంధ యాగము చేసినచో..ఇవ్వుడేగాక ఎప్పుడును సర్వ లోకములను శాశ్వతముగా జయించునని యర్థము గ్రహింప వలెను.

49 మూ. అంత్యయోర్య ధోక్తం. 18.

అంత్యయోఃఁ= చివరి రెండు దోషములకు, సమాధానము యధోక్తం= ఇది వఱకుఁ జెప్పిన దానివలెను గ్రహింప వలయును.

సూ. సం. 6. సూత్రములలో చెప్పఁబడిన రెండు దోషములకు సమాధానము ఇది వఱకుఁ జెప్ప బడిన రీతిగానే గ్రహింప వలయును.

వివ:- "న పృథి వ్యా మగ్నిశ్చేత వ్యో నాంతరిక్షం నదివి" భూమి యందు అగ్నిని చయనము చేయ దగదు. అంతరిక్షము నందును చయనము చేయరాదు. దివమందును చయనము చేయఁ దగదు. అనునర్థవాదము " హిరణ్యం విధాయ చేతవ్యం " బంగారముంచి చయనము చేయఁ దగును అను విధికి శేషము. ఇది హిరణ్య స్తుతి కొఱకు అంతరిక్షమందు దివమ నందు చయనము చేయరాదు అన్నది మామూలుగా నిత్యముగా స్థితిని చెప్పుటకును మాత్రమే అని తెలియునది. "ప్రాణవహదీర్ఘ బబరః వ్రీహణుని సంతానమైన బబరుడు" అన్నచోట దోషము ఇది వఱ

లోనే (20సూత్రము) పరిహరింపఁబడినది. కనుక అర్థవాదములో విధి వాక్యైక వాక్యముగా వాని వ్యర్థంపకై చెప్పఁబడినవిగాన ప్రమాణ ములె యని గ్రహింపవలయును.

ఇది అర్థ వాదాధి కరణము.

2. విధి వన్నిగదాఃᳫ (అధికరణములు 2)
అర్థవాదములు విధి వాక్యముల వంటివని తెలుపు నధికరణము.

50 మూ. విధిర్వాస్యాద పూర్వత్వాత వాదమాత్రం హ్యానర్థకం. 19
అపూర్వత్వాత్= క్రొత్తదగుటవల్ల విధిః వా స్యాత్= విధివాక్యమె యగును వాద మాత్రంహి= అర్థవాదమైతే అనర్థకం= అర్థములేనిది.

సూ. "బౌదుంబరో యూపా భవతి" ఇత్యాదులందు అపూర్వమగుట వల్ల విధియె చెప్పఁదగును. కాని అర్థవాదమని చెప్పరాదు. అర్థవాద మన్నచో అది యనర్థకమగును.

వివ:- బౌదుంబరో యూపో భవత్యూర్జ్వా ఉదూంబర. ఊర్క్వవశవ ఊర్జ్వైవాస్మా ఊర్జం ప్రమానాప్నోతి ఊర్జుఽవరుద్ధ్యై ఇతి (తై. 2. . 1.) మేడికఱ్ఱ యూపస్తంభ మగు చున్నది. బలమెమేడికఱ్ఱ, బలమె వశువులు బలమె మనలను పొందుచున్నది. బలమును వశువులను పొందుచున్నాఁడు బలము అవరోధము కొఱకు. అనునది విధియా లేక మేడికఱ్ఱయొక్క స్తుతియా అని సందేహము కలుగగా వ్యర్థయోజన రూపమైన విధి కలుగు చుండగా స్తుతి చెప్పరాదు అని భావము. గత్యంతరము లేనప్పుడుగాని వ్యర్థ యర్థ వాదమునకు లక్షణచే వ్యర్థంసార్థము చెప్పరాదని తెలియు నది. ఇది పూర్వపక్షము.

51 మూ. లోక వదితిచేత్. 20
లోకవత్= లోకమందువలె. ఇతిచేత్= అనియన్నచో

సూ. ఇయం గౌఃᳫ క్రీతవ్యాత్వయా ఈ గోవును నీవు కొనవలెను, అను వాక్యము దగ్గఱ ప్రయోగించిన "ఇయఁకిల గౌసంపన్న క్షీరాస్త్ర్య

పత్యా"ఈగోవు పూర్తిగాఁబాలు కలది దీని దూడ అడది" అను వాక్యములో విధిలేకున్నను ప్రశంసా వడమైనదిగా లోకమందు గ్రహింపఁ బడినట్లే వేదములో కూడ మేడికళ్ళు విషయములో గ్రహింపవలె నన్నచో- ఇది సిద్ధాంతిచేసిన ఆక్షేవణ.

52 మూ. న పూర్వత్వాత్. 21

అది పూర్వ మందుండుటవల్ల. న= అట్లు చెప్పరాదు.

మూ. పైనిలోక వ్యవహారములో పూర్తిగాపాలుగలది మొదలైన యర్థములో ఇదివరకు అందఱకు తెలిసినవెగాన అక్కడఁ బ్రశంస చెప్పకొన వచ్చును గాని వేదములోనివి అట్లు తెలియ బడినవిగావు పైఁగా మేడికళ్ళతో యూవస్తంభము చేయవలెను, అని విధి కుదురుచున్నపుడు ప్రశంస చెప్పరాదు.

వివ:- పూర్వపక్షవాక్యము. సిద్ధాంతిచేసిన ఆక్షేపమునకు ఖండనము.

53 మూ. ఉక్తంతువాక్య శేషత్వం. 22

వాక్య శేషత్వంతు= విధి వాక్యమునకు శేషము. ఉక్తం= ఇది వఱకుఁ జెప్పఁ బడినది గాదా.

మూ. విధివాక్యమున కేకవాక్యమగునని యిదివఱకుఁ జెప్పఁబడినది

వివ:- ఇది సిద్ధాంత సూత్రము. విధి వాక్యముతో ఏకవాక్యత యుండుట వలన విధి వాక్యైక్యతద్వారా ఫలజనకమగుచున్నది. కన ఇటు స్తుత లక్షణచేఁ జెప్పరాదని భావము.

54 మూ. విధి శ్శానర్థకః క్వచిత్తస్మాత్ స్తుతిః పరీయేత, తత్సామాన్యాదితరేషు తథాత్వం 23

క్వచిత్= కొన్ని చోట్ల విధిః చ= విధి వాక్యముగాజెప్పుట అనర్థకః= అనర్థకమైనది తస్మాత్= దానివల్ల, స్తుతిః= ప్రశంస, పరీతీయేత్= తోఁచును. తత్సామాన్యాత్= దానితో సామ్యముండుటవలన, ఇతరేషు= మిగిలినదాని యందును, తథాత్వం= అలాగే యుండుట. (చెప్పఁబడెను)

సూ. కొన్ని చోట్ల విధి అనర్థకము గాన అంత స్తుతి తోచుచున్నది గాన అటు స్తుతియె చెప్పఁ బడినది. అట్లు విధి యనర్థకమై స్తుతి తోచు చోట స్తుతి చెప్పఁబడు. ఇటువంటిస్థలములో మిగిలినయన్నిఁటి యందును అట్లే చెప్పఁ బడినది.

వివ:_ అప్పు యోనిర్వా అశ్వో అప్పు జో వేతనఃగుఱ్ఱము నీళ్ల యందుఁ బుట్టుకలది. పర్జన్యులిచెట్టు నీళ్ల యందుఁ బుట్టినది. "ఆపో నై శాంతాఃశాం తాభిరే వాస్య శుచం శమయతి" నీళ్ళు శాంతమైనవి శాంత మైన నీళ్ళచేత వీనియొక్క శోకమును శాంత వఱచు చున్నాఁడు అను చోట గుఱ్ఱమును నీటియందుఁ బుట్టుక కలదానినిగాఁ జేయ వల యును, పర్జన్యులి చెట్టును నీటియందుఁ బుట్టినదానినిగాఁ జేయవలయును. "అని విధ్యర్థము జెప్పవీలులేదు గాన అనర్థకము. అందుచేత స్తుతి కల్పింవఁ బడుచున్నది. ఇట్లే విధి సందర్భించని యితర స్థలములందు నిట్లే స్తుతి చెప్పవలెనని భావము.

55 మూ. పర్యకరణే సంభవన్నవకర్షో న కల్పేత్ విద్యా నర్థక్యం హితం ప్రతి. 24

పర్యకరణే= దర్శపూర్ణ మాసపర్యకరణమందు, సంభవన్= స్తుతి సరిపోవు చున్నపుడు అవకర్ష= విధియొక్క యవకర్ష (ఇంకొకరి నుండి తెచ్చి చెప్పుట) న కల్పేత్= కల్పింపరాదు. అట్లు కల్పించినచో విధి= విధి యొక్క= అనర్థక్యం= అనర్థకత్వము స్యాత్.

సూ. దర్శపూర్ణ మాసపర్యకమణమందు స్తుతియె సరిపోవు చున్న పుడుదానిని విధి వాక్యముగాఁ గల్పించరాదు అట్లు కల్పించినచో విధి అనర్థక మగును.

వివ:_ యో విదగ్ధఃస సైబ్రుతఃయోఽ బ్రుతఃసరోద్రోయఃశ్రుతఃసదైవత్వఃతస్మాదవి దహతా శ్రిపయితవ్యఃసదైవత్వా యేతి (తై. సం. 2. 6- 3) ఏ పురోడాశము ఎక్కువ కాచఁబడి నల్లఁబడెనో యది నిఋతిదేవతది, ఏదిబ్రాఁగలేదో. అది రుద్రునిది ఏదిబ్రాఁగినదో ఆది దేవతలది కాన ఎక్కువకాగి నల్లఁబడకుండ బ్రాచదగినదో ఆది దైవతము కొఱకగును "అనుచోట స్తుతి సరిపోవుచున్నది. విధివాక్య

ను గా చెప్పినచో "ఎక్కడ నైఋతి యాగము ఉండునో అక్కడ నల్ల ఁ డునట్లు చేయవలయును. అని విధి వాక్యముగఁ జెప్పుకొనవలెను. అట్లై నచో వ్యర్థకరణము బాధితమగును. ఏలయనఁగా దర్శ పూర్ణమాసకర్మను గూర్చి నైఋత యాగమే లేకపోవుట నల్లబడునట్లు చేయవలెను. "అనువిధి ఁ రిపోదు అది యనర్థక మగును. కాన అటు స్తుతియు చెప్పవలయునని భావము.

56 మూ. విధౌచ వాక్య భేదః స్యాత్. 55

ఁధౌచ= విధియొక్క యర్థమందైనచో వాక్యభేదః స్యాత్= వాక్యభేద ఁ గును.

సూ. విధియె యర్థము చెప్పినచో విధివాక్యము ఏక వాక్యతను జెప్పక విధివాక్యము కంటెవేఱుగా వాక్య భేదము చెప్పవలసి యుండును.

వివ:- 'యోవి దగ్ధః' అనుచో నైఋతి యాగ విధి నిస్వీకరించినచో తస్మాది విదహతా అను వాక్యముకఁటే మఁదున్న వాక మునందు భేదము చేయవలసి యుండును అట్లు చేయుటసరిగాదు. "తసాద విదహతా" అనుదానితో ఏకవాక్యత యుండుటవలన బొమంబరో యూపాభవతి, మేడి కట్ట యూపస్తంభ మగుచున్నది "అను విధియందు విధికంటె భిన్నమైన దానిని ఆశ్రయించినచో ఊర్జ్యోఽవరుద్ధ్యై బలము అవరోధముకొఱకు అను దానిలో వాక్యము భేదించును. ఇట్లు మేడికట్ట స్తంభము ప్రశస్తము. అది బలము అవరోధముకొఱకు అని మరలచెప్పవలసి వచ్చును. మొదట మేడికట్టను ప్రశంసించి తిరిగి అది బలావరోధము కొఱకు అని యసంగ తార్థము చెప్పవలసి వచ్చును. స్తుతిగా విధి విభక్తిని జెప్పి మరలదాని చేతనె ఫలకల్పనలో వాక్యావృత్తి రూపమైన వాక్య భేదము చేయవలసి వచ్చును అని భావము.

ఇది విధి వాక్యము వంటివి అరథివాక్యములని తెలుపు అథికరణము

3. అర్థవాదములు హేతువుల పంటివని చెప్పు నధికరణము

57 మూ. హేతుర్వాస్యా దర్థవత్త్వోప పత్తిభ్యాం . 56

సిద్ధా అర్థవత్త్వో ప పత్తిభ్యాం= అర్థము కలిగి యుండుటనుబట్టి ఉపపత్తిని బట్టి హేతుః వాస్యాత్ హేతువుగానె యుండును.

సూ. సార్థక మగుట వల్లన సతిపోవుట వల్లను అర్థ వాదము హేతుపై యుండును వేముస్తుతి గావూ

"వివ:- శూర్పేణ జుహోతితేనహ్యన్నం క్రియతే" చేటతోహోమము చేయుచున్నాడు దానిచేతనే అన్నముచేయబడు చున్నది." అనుచోట స్తుతియా హేతువా అని సందేహము గలుగుచున్నది. "ఎందువే దానిచేత అన్నము చేయబడు చున్నదో. అందువలన చేటతో హోమము చేయబడు చున్నది. " అని హేతువు చెప్ప వలయును. ఏదేది అన్నమునకు సాధనమో అదెల్ల హోమమునకు సాధనమగునని తేలినది. అందువలన గరిట గిన్నె మొదలగునవి గూడ హోమసాధనములే అని విధించుట ద్వారా అర్థవత్త్వమును చేటయను పదము తక్కినయన్న సాధనములను బోధించుటద్వారా ఉపపత్తియుం గలుగుచున్నది. అందువే ఇక్కడ హేతువేగాని స్తుతి చెప్పరాదని పూర్వ పక్ష యాశాంక.

58 మూ. స్తుతిస్తుశబ్ద పూర్వత్వాద చోదవాచ తస్య. 27
శబ్దపూర్వ త్వాత్= విధిశబ్దమే పూర్వముగ (అపేక్షతముగ) కలదగుటవలన స్తుతిః తు= స్తుతియె తస్య= దానికి, అచోదనాచ= విధిలేకపోవుటయె కూడ

సూ. "శూర్పేణ జుహోతి" చేటతో హోమము చేయుచున్నాడు. ఇత్యాదులు "తేన హ్యన్నం క్రియతే' దానిచేఅన్నము చేయబడుచున్నది. ఇత్యాదులె పూర్వముగాఁ గలవగుట వలన అట స్తుతియె గాని దానికి హేతుత్వము చెప్పరాదు.

వివ:- "శూర్పేణ జుహోతి" చేటతో హోమము చేయుచున్నాడు అనునది విధి తేన హ్యన్నం క్రియతే దానిచే అన్నము చేయబడుచున్నది. అను వాక్యముచే చేట స్తుతింపఁ బడుచున్నది. కాని చేటతో అన్నది హేతువుగాదు. చేటతో హోమము చేయుచున్నాడు అనుచోట దృతీయా విభక్తిగల చేట శబ్దము దానిచే అన్నము చేయబడుచున్నది. అనుదానిదగ్గఱ నున్నది. కనుక దానిచే చేట శబ్దము పరామర్శింపఁబడి

విధిద్వారా స్తుతియె చెప్పఁ బడుచున్నది. కాని దగ్గఱగాలేని గరిటె గిన్నె మొదలగువానికి అర్థవత్త్వోపపత్తులు కుదురవు కనుక హేతువర్థము చెప్పక స్తుతినె చెప్పవలయునని భావము. ఇది సిద్ధాంత సూత్రము.

59 మూ. వ్యర్థా స్తుతి రన్యాయ్యా ఇతి చేత్, 29

వ్యర్థే= వ్యర్థమైనపుడు, స్తుతిః= స్తుతి అన్యాయ్యా= న్యాయమైనదికాదు. ఇతిచేత్= అన్నచో

నూ, గిన్నె మొదలగు వానివలె అన్నమునకుఁ బ్రకృష్టసాధనము గాక పోవుటచే వర్థమైన చేటయందు స్తుతిచెప్పుట యన్యాయమన్యమని చెపిన్నచో.

వివ:- సిద్ధాంతి చెప్పిన వాక్యమునుగూర్చి పూర్వపక్షి శంకావాక్యమిది.

60 మూ. అర్థస్తు విధిశేషత్వాత్ యథాలోకే 30

లోకే యథా= లోకమందువలె విధిశేషత్వాత్= విధికి శేషమగుటవలన అర్థఃతు అర్థవంతమె.

వివ:- లోకమందు బలవంతుడైన దేవదత్తుకు యజ్ఞదత్తాదులను గెల్చును అని చెప్పుదురు. ఇందు బలవంతుఁడైన అనుశబ్దము మామూలు మనుష్యుల కంటె బలవంతుఁడనియె గాని సింహశార్దూలాదుల కంటె బలవంతుఁతుడను నర్థములోఁ బ్రయోగింపఁ బడలేదు. అట్లే చేట శబ్దము అన్నోత్పత్తి సాధనములైన నాఁగలి మొదలగువానికంటె శ్రేష్ఠమనియె కాని గిన్నె మొదలగువానికంటె శ్రేష్ఠమని చెప్పుటకు ఉద్దేశింపఁబడలేదు. కాన అది వ్యర్థముగాదు. సార్థకమెయని భావము. ఇది పై యాశాంకకు సమాధానము.

61 మూ. యది చ హేతు రవ తిష్ఠేత నిర్దేశాత్ సామాన్యాదితి చేద వ్యవస్థా విధీనాం స్యాత్. 31

నిర్దేశాత్= చేటహేతువుగా నిర్దేశించుటవలన హేతు- హేతువై అవతిష్ఠేత

యదిచ ఉండునుగదా సామాన్యాత్= తృతీయ సామాన్యముగా హేతు నాచకముగా నుండుటవల్ల ఇతిచేత్= అన్నచో విధీనాం= విధివాక్యము లకు అవ్యవస్థా- వ్యవస్థలేకపోవుట, స్యాత్- అగును.

చేటచేత అని హేతువుగా నిర్దేశించుటవల్ల హేతువుగానె యుండును సామాన్య నిదేశమునుబట్టి (చిత్తుల్తో2) ఆని యన్నచో ఇట్లు చెప్పినపుడు ఇతర విధులలోఁ గూడ ఇది హేతువు ఇది విధి యన్న వ్యవస్థ పోవును.

వివ:- శూర్పేణ జుహోతి అన్నచోట తృతీయను బట్టి హేతుత్వము చెప్పుట మొదలు పెట్టినచో 'వ్రీహి భిర్యజేత్' వడ్లచే యజించుచున్నాడు. ఇత్యాది విధులందు ఇట్లే చెప్పవలసి వచ్చును. అట్లు చెప్పుచున్నచో ఇది విధి ఇది హేతువు అను వ్యవస్థ లేకపోవలసి వచ్చినది గాన నిట స్తుతి యె చెప్పవలయునని భావము.

ఇది అర్థవాదములు హేతువుల వంటివని చెప్పు నధికరణము 4

మంత్రములు అర్థమును దెలుపుటకని తెలుపు నధికరణము-4

మూ. తదర్థ శాస్త్రాత్ 32

సూ. దాని కొఱకయిన శాస్త్రమువలన అర్థమ:గలుగుచుండ మరల మంత్రములు చెప్పుట ఆ మంత్రోచ్చారణము వలన అదృష్టము సిద్ధించు టకె గాన ఆ మంత్రములు వివక్షితార్థము దెలుపుటకు మాత్రముగాదు.

ఇది ఆక్షేప సూత్రము

వివ:- ఉరుపృథా ఉరుప్రథస్వ,

అని చెప్పుటచేతనె పరిపోవు చుండఁగా పురోడాశం పృథయతి' పురోడాశ మునుఁ ముందుగా ఇచ్చు పిష్టము వృద్ధము చేయుచున్నను అని చెప్పుట వివక్షి తార్థమును దెలుపుటకు కాదు. అట్లే "దేవస్యత్వా" దేవునికి నిన్ను అని మొదలుపెట్టి "గాయత్రేణ చ్ఛందాసాఽఽదదే" గాయత్రీచ్ఛంద స్సుచే నిన్ను తీసికొనుచున్నాను "అని యా విధముగాఁ జెప్పుటచేతనె సరిపోవుచుండ చతుర్థిరభి మాదత్తే "నాలుగింటిచేత అభిని (గుణపము వంటి కట్టసాధనలు తీసికొనుచున్నాఁడు అని చెప్పుటచె ఉచ్చారణ

దృష్టము కొఱకేగాని అర్థబోధకొఱకుఁ గాదని తెలియుచున్నది గాన పై వానిలో ఊచ్చారణా దృష్టమై వ్యర్థోజనకుని ఆక్షేపము. అట్లే "ఇమా మగృభన్ రశామృతస్యఇత్యశ్వాభిధానీ అశ్వమమసేతు న జాయతో మాదత్తే అనుచోట అని స్త్రీ లింగముచేఁ తెలియుచుండ అశ్వాభిధానాం అని మరల నేల చెప్పవలెను ఇట్లు చెప్పుటచే ఊచ్చారణకేనని అర్థబోధకుఁ గాదుచ్చారణ

32 సూ. వాక్యమంచుఁ బదక్రమములు నియమముగా నుండుటవల్ల మంత్రములు వివక్షితార్థను దెలుపుటకు మాత్రముగాదు.

వివ:- మంత్రమునియత పదక్రమములై యున్నవి. "అగ్నిర్ధూర్వా దివఃా" నియమముగాఁ జెప్పుట యర్థబోధకొఱకే అయినచో వివర్యయ ముగాఁ గూడ అర్థబోధ గలుగు చునన్నది. కాన ఇంక నియమము అనర్థ కము .నియమించుటవలన మంత్రములు ఆర్థి బోధకొఱకుఁగాదు ఊచ్చారా దృష్టము కొఱకు అగును అని ఆక్షేపము.

మూ. బుద్ధ శాస్త్రార్థ్.

33 సూ. వ్యర్థయోగము వలన్ల తెలియుచున్నను మరల దానిని దెలుపుటవలన మంత్రములు వివక్షి తార్థము దెలుపుటకు మాత్రముగాదు.

వివ:- అగ్నీధ్రుఁడు అగ్నిని వ్యర్జ్వలింపఁ జేయుటచేతనె తెలియు చుండఁగా "సంప్రైషేఅగ్నీ దగ్నీన విహర" సంప్రైషములు అగ్నినుండి యింకొక అగ్నులతో విహరించుము" అని చెప్పుటవ్యర్థముగాన ఇది అర్థ బోధకొఱకుఁగాదు ఊచ్చారణా దృష్టము కొఱకేయని యాక్షేపణము.

మూ. అవిద్యమానవచనాత్.

34 సూ. లేని విషయములను దెలుపుట వలన మంత్రములు వివక్షి తార్థ బోధకుఁగావు. (ఋగ్వే- 4-5-58)

వివ:- "చత్వారిశృంగా త్రయెఽస్య పాదాఃా ఈ యజ్ఞమునకు నాలుగు వేదములు కొమ్ములు "మూఁడుపాదములు" యజ్ఞసాధన మైన దేనికిని నాలుగులు మొదలైనవి యుండవుగాన ఇది వివక్షితార్థ బోధకుఁ

గాదని భావము. అట్లే "మామాహింసేః" హింసింపకు హింసింపకు అని యజ్ఞములో "హింసయే " లేనప్పుడు అది యింక దేనిని చెప్పును.

మూ. అచేతనేఽర్థం బంధనాత్

35 సూ. అచేతనము విషయముగా చేతనవిషయములైన యర్థము లను నిబంధించుట వలన మంత్రము అర్థబోధకొఱకుఁగావు.

వివ:- "ఓషధే త్రాయస్వైనం" ఓ ఓషధీ! వీనిని రక్షింపుము. ప్రణోత గ్రావాణః "ఓ శిలలారా! వినుఁడు" ఓషధి శిలలు అచేతనములు వీని విషయమై రక్షణ శ్రవణాది కార్యములచే తన విషయములు చెప్పఁ బడినవి. ఇట్లు చెప్పరాదు కాని చెప్పుటవలన అవి అర్థ బాధ కొఱకు(గాదు) ఉచ్చారణా దృష్టమునకని యాక్షేపము

మూ. అర్థ విప్రతిషేధాత్.

36 సూ. మంత్రార్థములకుఁ బరస్పరము విరోధ ముండుట వలన మంత్రము అర్థ బోధకొఱకుఁగాదు.

వివ:- "అదితిర్ద్యౌः అదితి రంతరిక్షः" దివము అదితి, అంతరిక్షము అదితి " ఒక్క అదితినే దివముగాను అంతరిక్షముగాను జెప్పుట విరుద్ధము "ఏకోరుద్రో నద్వితీయోఽవతస్థే అనంఖ్యాతాः సహస్రాణియే రుద్రా అధి భూమ్యాः, రుద్రుఁడొకఁడే రెండవవాఁడు లేఁడు. అనిచెప్పి భూమియందు లెక్కలేని వేలకొలంది ఏ రుద్రులున్నారో" అని చెప్పుట విరుద్ధము కాన అర్థ బాధకు ఇదిగాదు అని ఆక్షేపము.

1 2

మూ. స్వాధ్యాయవ దవచనాత్

37 సూ. "స్వాధ్యాయోఽధ్యేతవ్యः" స్వాధ్యాయము చదువఁదగినది అని చెప్పినట్లు అర్థము తెలిసి కొనవలయు నని చెప్పక పోవుటవలన మంత్రము అర్థబోధకుఁ గావు.

వివ:- ఇదియుఁ బూర్వ పక్షి సూత్రము.

మూ. అవి జ్ఞేయాత్.

38 సూ. కొన్ని మంత్రముల యర్థము తెలిసికొన శక్యము కాక పోపుట వలన మంత్రములు ఉచ్చారణార్థమెగాని అర్థబోధకుఁగావు.

వివ:- "అమ్యకిసాత్ ఇంద్ర ఋష్టి రస్మే" సృణ్యే వ్యజర్భరీ తుర్ఫ రీతూ: ఇంద్రః సోమస్య కాణుకా" ఇత్యాది మంత్రములకు అర్థము చెప్ప శక్యముగాదు, కాన అర్థబోదకొఱకుఁ గావనిశంక.

మూ. అనిత్య సంయోగాన్మంత్రా నర్థక్యం

39 సూ. అనిత్య వస్తువులతో సంబంధ ముండుటవలన మంత్రములు అనర్థకములు కాన ఉచ్చారణార్థములె.

వివ:- "కింతే కృణ్వంతి కీకటేషుగావ: ఆయెడ్లు కీకటదేశములందు ఏమి చేయును" "నైచాశాఖం నామనగరం పృమగంధో రాజా" నైచాశాఖమను నగరము పృమగంధుఁడనురాజు" ఇవి యనిత్య వస్తువులు. కీకటాదులకు పూర్వము ఈ మంత్రము అనుభూత పూర్వములు గావు. కాన ఇవి యుచ్చారణార్థమెగాని వివక్షితార్థ బోధకుఁగావ నిక్షేపములకు సమాధానము చెప్ప బడుచున్నది.

2 3 1

మూ. అవిశిష్టస్తు వాక్యార్థ:.

40 సూ. లోకమందువలె వేదమందును పృయోగింపఁ బడువాక్యముల యర్థము విశేషము లేనిది.

వివ:- కేవలుచ్చారణార్థము గాక అర్థబోధకెయని భావము.

మూ. గుణార్థేన పునఃశ్రుతిఃశ్రుతిఃశ్రుతి

లకు సముచ్చయమును బోధించుటకై యట్లు చెప్పఁబడినది కాన మంత్ర
ము అర్థ బోధకేయని భావము.

మూ, వరి సంఖ్యా

42 సూ. పర్యస్తతా పర్యస్తతార్థములందుఁ బ్రవర్తింపఁగా యొక
దానియందె నియమము చేయవలయును.

వివ:_ "అశ్వభిధానా మాదత్తే" అని మరల చెప్పుట అశ్వరవననే
స్వీకరించుచున్నాఁడు అని చెప్పుటకు గార్థభ రవనను స్వీకరించుటలేదు
అని నియమించుటకని భావము.

మూ. అర్థ వాదోవా.

43 సూ. "ఊరు ప్రథస్వ" గొప్పగా విస్తరింపుము, అనుచానిచేతఁ
పిద్దించుచున్నను మరల చెపులఁచె అది 'పురోడాశం పచతి' అను
అర్థవాద మైనను అగును.

వివ:- కావున యనర్థకము గాదని భావము
2 1

మూ. అవిరుద్ధం పరం.

44 సూ. విపర్యయ పఠనముకంటె నియత క్రమముగల పఠనము
లో మిగుల అపూర్వ ముండునుగాన అట్లు పఠించుటయు అవిరుద్ధమే.
1 3 2

మూ. సంప్రైషే కర్మ గర్హాను పాలంభః సంస్కారత్వాత్.

45 మూ. సంప్రైషములో (=అనుజ్ఞా వాక్యములో) మంత్రములు
మరల స్మరించినచో అగ్నీద్రునికి సంస్కారము గలుగుట వలన కర్మ
బోధలోని దూషణము దూషణముగాదు.

వివ:_ చేయ వలసినదని తెలిసినను అనుష్ఠాన కాలమందు స్మరణచే
ప్రయోజనము గలుగును. నియమముకొఱకు మరల చెప్పఁబడుచున్న
దని భావము.
1 2

మూ. అభి ధానే ఽ ర్థ వాదః

46 సూ. మంత్రమందు చత్వారి ఇత్యాదులు అర్థవాదము.

వివ :- చత్వారి శృంగాః తయోఽస్యపాదాః " అనుమంత్రము సూర్యునిని ఒకజంతువుగా రూపకముద్వారా యాగస్తుతి చేయుచున్నది." ఈ సూర్యునికి దివమందున్న నాలుగు యామములు శృంగములవంటివి. శీతము ఉష్టము వర్షము ఈ మూడు పాదములు దక్షిణాయనోత్తరాయణములు రెండు అయనములు శీర్షములు, సప్తాశ్వములు హస్తములు, సవనత్రయరూపముగా బద్ధమైనది. పృష్టికరణముగా వృషభము. మహాదేవుడై మర్త్యులను ఉత్పాహపఱచుచు సూర్యాభిన్నమైన యగ్ని యావేశించెను. "అని ఇట్లే ఓషధేత్రాయస్వ" ఓషధీః రక్షింపుము. అని స్తుతికై చేతనత్వా రూపయా గాశ్వణః శ్రిబోత" అచేతనములయ్యును రాళ్లు వినుచున్నవి. ఇంకఁ జేతనులైన బ్రాహ్మణుల సంగతి చెప్పనేలయని స్తుతికై యట్లు చెప్పఁబడెనుగాన అనర్థకములుగావని భావము.

మూ. గుణాద వివక్షిదః స్యాత్

47 సూ. గుణములు చెప్పుటవంన అదితిర్ద్యౌః ఇత్యాదులందు విరోధములేదు.

వివ:- నీవే తల్లివి తండ్రివి అని చెప్పినట్లు అదితియె దినము అదితియె అంతరిక్షము అని వాని గుణములను బోధించుటకట్లు చెప్పఁబడెను. అట్లే ఏకరుద్రై వత్యమందు ఒకడే రుద్రుఁడనియు నూఱుగురు రుద్రులుగల దేవతయందు నూరుగురు రుద్రులు అని చెప్పఁబడెను గాన విరోధము లేదని భావము.

2 1

మూ. విద్యావచన మసం యోగాత్.

48 సూ. స్వాధ్యాయకాలమున కర్మలతో సంబంధము లేకపోవుట వలన అప్పుడు (విద్యా + అవచనము=) ఆర్థ జ్ఞానమునుగూర్చి చెప్పబడలేదు.

వివ:- అందుచే దానికి అర్థ జ్ఞానము అవసరము లేదనుటలో తాత్పర్యము గాదని భావము.

మూ. సతఃపరమ విజ్ఞానం

సతఃఁ= ఉన్నదానికి, పరం= మిక్కిలి, అవి జ్ఞానము= ప్రమాదాస్యాదుల బట్టి తెలియక పోవుట అగుచున్నది.

48 సూ. "అమ్యక్‌సాత్ ఇత్యాదులకు అర్థమున్నను ప్రమాదాలస్యాదులను బట్టి మాత్రము తెలియుటలేదు అర్థములేకకాదు.

వివ:- అమ్యక్‌సాత్ అని అగస్త్యార్ష ప్రయోగము దానిచే ఇంద్రుఁడు అమితత్వమును ధనమును ప్రార్థించి పొందెను. కోత్వంతూన ఇందర్ తం రయిందా" అని పైఋక్కులోఁగలదు. అదొ దానిలోను గ్రహింపవలయును. అమ్యక్‌సాం= అమా ఆమాత్యేన= అమాత్యునితో సహాంచాతీతి= కూడ ఉన్నాఁడు గాన అమక్వా అమాత్యునితో ఇంద్ర= ఇందుర్డా: తే= నాయొక్క, ఋష్టిఃఁ= ఆయుధమును అస్మే= అస్మాకం, మాకిమ్ము. అని యర్థము. భూతాంశుఁడను ఋషిజరామరణ నిరాకరణమునకై "శుర్ధ్యేవ" అను దానిచే అశ్వినీ దేవతలను స్తుతించెను. శృణ్వాణవ= శృణి= అంకుశములకు, దగినవి= ఏనుగులునువలె జర్భరీ= జృంభమాణే= జృంభించుచున్నవారై నైతోశౌ= యోద్ధలవలె తుర్భరీతూ= త్వరమాణౌ= త్వరపడుచున్నవారై పర్భరీకా= శోభకలవైన ఉదన్నఁ= వర్షాకాలమున బుట్టిన చాతక పక్షులవలె, మదేరూ= మదము కలవారైయున్న యశ్వినీ దేవతలారా: మే= నాయొక్క జరాయు మరాయు= జరామరణ ధర్మములు దేహమును, అజరయమయకం= జరామరణములు లేనిదిగాఁ జేయుడని కోరిక, ఇంద్రఃఁ= ఇంద్రుఁడు సోమస్య= సోమరసమును, కాణుకా= కామించువాఁడు అని యర్థములు గ్రహింపవలయునే అనర్థకములనరాదని భావము ఇట్లే అన్నిచోట్లను.

మూ. ఉక్తశ్చానిత్య సంయోగఃఁ

50 సూ. అనిత్యులతో సంయోగముచే గూర్చిన దోషము ఇదివఱకే చెప్పఁ బడినది (చూ. 1 అధ్యా. 1 పా. 21 సూ)

మూ. లింగోప దేశశ్చ తదర్థత్వాత్.

51 సూ. అగ్నిని గుఱించిన యుపదేశములు అగ్నినిగూర్చిన అర్థముగల దగుటవలన మంత్రములు సార్థకములెగాని యుచ్చారణార్థ ములుగావు.

వివ:- అగ్నేయ్యా ఽఽ గ్నీధ్రీముపతిష్ఠతే" అగ్ని దేవతగాఁ గల ఋక్కుతో అగ్నీధ్రీమను మండమును స్తుతి చేయవలయును. అనుబాట అగ్ని దేవతగా గలవని అగ్ని లింగము నుపదేశించుట అర్థజ్ఞానము లేకుండ గుదరదు. ఆగ్నేయా అనుపదము అగ్ని దేవతగాఁగల అను అర్థములోతద్ధిత ప్రత్యయముఁగా ఏర్పడినదిగాన ఆ యర్థము గలిగిన దగుటవలన సార్థ కములని భావము.

మూ. ఊహ

52 సూ. ఊహము ఊహనిషేధమును మంత్రములలోఁ జెప్పుటవలన మంత్రములు సార్థములు.

వివ:- అవసరమైనచో వాక్యములు అన్వయించుటకు వచనావిభక్త్యా దులను మార్చుకొని చెప్పుకొనుట ఊహము. మాతా మన్యతా మనుపితా " తల్లి తలచుగాక తండ్రి తలచుగాక " అనుచోట బహు వచనయాగములో " ఏనం" 'దీనిని' అనువది ఏకవచనమున గుదురక "ఏనాన్" 'వీనిని' అని బహువచనముగా మార్చిన ఊహమువలె " నమాతా వర్ధతే నోపితా "మాతవదము పెరగదు, పితావదము పెరగదు" అని ఊహ నిషేధింపఁ బడినది. అనఁగా మాతవదము "మా తరః" అని 'తల్లులు' పితా వదము 'పితరః' 'తండ్రిలు' అను శబ్దము పెరగదు అని నిషేధింప బడినది. గాని తల్లులు పెరగరనిగాదు కాన ఇట్లు ఊహము చెప్పుట, ఊహనిషేధము చెప్పు టయు అర్థము చెప్పునపుడుగాని, గుదురదు గాన మంత్రములు సార్థక మని భావము.

మూ. విధి శబ్దాశ్చ.

53 సూ. విధి శబ్దములును వివక్షితార్థబోధకములే యగును.

వివ:- "అగ్నే గృహపతౌ శీతం హిమాఃశతం వర్షాణి జీవ్యాసం "ఓయగ్నీ: గృహపతీ: నూఱు హేమంత ఋతువులు నూరు వత్సరములు

జీవింతునుగాక. ఇత్యాదులు వివక్షితార్థ బోధకములైనపుడేగాని కుదరవని భావము.

ఇది మొదటి యధ్యాయమున రెండవ పాదము

ఇంక

మొదటి యధ్యాయమున మూడవ పాదము

స్మృతిప్రామాణ్యమును దెలుపునధికరణము 1

1 2 3 4 5

మూ. ధర్మస్య శబ్దమూలత్వా దశబ్ద మనపేక్షం స్యాత్.

1 సూ. ధర్మము వేదమూలముగాన వేద భిన్నములైన స్మృతులు అపేక్షింపక పోవలసి వచ్చును.

వివ:– స్మృతులు మానకృతములు. అందుచెప్పఁబడిని ధర్మములు అప్రమాణములగునని యాశంక.

మూ. అపి వాకర్తృ సామాన్యాత్ ప్రమాణమను మానంస్యాత్.

2 సూ. వైదిక కర్మానుష్ఠానమునకు స్మృతులకుఁ గర్తలొకరే యగుటవలన వానికిఁ బ్రమాణమగు వేద భాగము అనుమానింపఁ బడిన దగును.

వివ:– వైదిక మంత్రములు ఏయే కర్మలందు వినియోగింపఁబడునో ఆ కర్మలకు కల్పసూత్రములలోఁ జెప్పఁ బడెను. అవియు స్మృతులను రచించినవారు మహర్షులే, ఆ స్మృతులు గూడ వేద మూలకములే. ఆవేద భాగములను అనుమానముచే నూహింపవలయును. ఆ స్మృత్యులు ధర్మములకు ఆధారమైన ఆవేద భాగములు శాఖలనంతములై విప్రకీర్ణములై యుండుటవలనను పురుషుల వ్రమాదముఁవలనను మనకుఁ గనిపించుటలేదు కాన స్మృతులును ప్రమాణములెయని భావము.

" శాఖానాం విప్రకీర్ణత్వా త్పురుషాణం వ్రమాదతః
నానాప్రకరణస్థత్వాత్ స్మృతేర్మూలం నదృశ్యతే.

సంచినోతి" వేతనపుఁజావమీద వ్రజాపతికి సంబంధించిన వానిని పోగు చేయుచున్నాఁడు. "యవ శబ్దమును దీర్ఘశూకములందు ప్రియంగువు లందురు. వరాహ శబ్దమును వందియందును నల్లనివక్షి (కాకి) యందును వేతస శబ్దము ప్రబ్బలి చెట్టునందును నేరేడు చెట్టునందు వ్యవహరించు చున్నారు. రెండు అర్థములు చెప్పినను విరోధము లేదుగాన ఏదో ఒక యర్థము చెప్పి ఒకటి మానినచో విప్రతిపత్తి సమానమేగాన రెండు అర్థ ములు చెప్పవచ్చునని పూర్వపక్షము.

2 1

మూ. శాస్త్ర స్థావా తన్ని మిత్త త్వాత్

9 సూ. శబ్దముల విషయమై వేదముల విషయమై శిష్టులస్మరణ శక్తియె నిమిత్తమై యవిచ్ఛిన్నముగా నుండుట వలన శాస్త్ర నిష్టులగు శిష్టులే యిందు ప్రమాణము.

వివ :- కనుక శాస్త్ర నిష్ఠులగు శిష్ఠులు చెప్పిన ప్రకారము అర్థ నిర్ణయము చేయనగునని భావము. శాస్త్ర నిష్టులగు శిష్టులు యవలనఁగా యమ మయేషు కరంభపాత్రేషు విహితేషువాక్య శేషం యత్కిన్వా ఓష ధయో మ్లాయంతే అధ్వై తే మోదమానా ఇమోత్తిష్ఠం తీతి అను చానిని బట్టి యవలనంగా దీర్ఘశూకములని, తస్మాద్వరాహంగా వ్యేను ధావంతి" అను దానిచే వరాహ మనఁగా వందియని, అప్సు కేతన ఇతి అను చానిచే కేతన మనఁగా వ్రబ్బలి అని నిర్ణయము చేయవలయునని భావము.

మ్లేచ్ఛ ప్రసిద్ధ పదార్థ ప్రామాణ్యాధి కరణము

3 4 5 2 1

మూ. చోది తంతు ప్రతీయే తాఽవిరోధాత్ ప్రమాణేన.

10 సూ. శాస్త్ర ప్రమాణముతో విరోధము లేకపోవుట వలన అశిష్టుల చేఁ జెప్పఁబడన దైనను ప్రమాణముగనే యుండును.

వివ:- అశిష్టులచేఁ జెప్పఁబడిన పిక, నేమ, సత, తామరసాది శబ్దము లకు వారుచెప్పినట్లుగనే యర్థములు గ్రహింపవలెనా లేక ఆ శబ్దములకు

వ్యాకరణోక్త ప్రకారముగా ప్రకృతి ప్రత్యయములను గల్పించి యర్థము చెప్ప వలెనాయని సందేహము రాఁగా ఆ యశిష్టులు చెప్పిన యర్థములు శాస్త్ర విరుద్ధములుగా నుండుటలేదు గాన వారు చెప్పిన పిక= కోకిల, నేమ= సగము తామరస= పద్మము, సత= దారుమయపాత్ర, పారిమండల = శతచ్ఛిద్రాద్యర్థములు గ్రహింపవలెనని భావము

కల్పసూత్రములు స్వయముగా అప్రమాణము అని తెలుపు నధికరణము 7

1 2 3

మూ. వ్యయోగ శాస్త్ర మితి చేత్

11 సూ. మాశక, హాస్తిక కౌండిన్యకాది యాగానుష్ఠాన, శాస్త్రము లైనే కల్పసూత్రములు వేదములవలె అపౌరుషేయములన్నచో.

వివ:_ ఇది పూర్వపక్ష సూత్రము.

2 1

మూ. నాఽవన్ని య మాత్.

12 సూ. స్వరూది రూపమైన సరియైన నియమము లేకపోవుట వలన కల్పసూత్రములు అపౌరుషేయములని యనరాదు.

మూ. అవాక్య శేషాచ్చ.

13 సూ. అర్థవాదములందు వలె స్తుతి రూపమైన వాక్యశేషములు (అర్థవాదములు) ఈకల్పసూత్రములందు లేక పోవుటవలనను అవి అపౌరుషేయము అనరాదు.

మూ. సర్వత్ర వ్యయోగాత్ సన్నిధాన శాస్త్రాచ్చ.

14 సూ. సర్వకల్పసూత్రములందు శ్రుతి సన్నిధానమైన శాస్త్రము కంటె విరుద్ధమైన దానిని వ్యయోగించుట వలనను కల్ప సూత్రములు అపౌరుషేయము అనరాదు.

వివ:_ " సర్వాణిహవీ వింషి వర్యగ్ని కరోతి " అనునది పురోడాశం ర్యగ్ని కరోతి " అను వ్యత్యక్ష శ్రుతికి విరుద్ధమైనది. "సర్వ=పూర్వపక్షో

దర్శన్య" అనునది "పౌర్ణమాస్యాం పౌర్ణమాస్యాయజేత" "అమావాస్యాయా అమావాస్యయా యజేత" అను ప్రత్యక్ష శ్రుతికి విరుద్ధము

సామాన్య శ్రుతికల్ప నాధి కరణము 8

1 3 2 4

మూ. అనుమాన వ్యవస్థానాత్ తత్సం యుక్తం ప్రమాణం స్యాత్.

15 సూ. ఆయాస్మృతులను బట్టి పాశ్చాద్యాచారమును బట్టియు కల్పించుకొన్న ప్రమాణమైన శ్రుతి తత్స్మృతి పాశ్చాద్యాచార యుక్తముగనె యుండును.

వివ:- వశ్రత్యక్షముగా శ్రుతి కనిపింప నపుడు స్మృత్యాది లింగములను బట్టి కల్పించు కొనఁ దగిన స్మృత్యాదులు ఆయాస్మృత్యాదుల కనుకూలముగనె కల్పించు కొనవలయునని పూర్వపక్షము ఈవిధముగ గౌతమీయ గోభిలీయస్మృతులు ఛందోగులచేతనె గ్రహింపఁ బడును. వసిష్ఠ స్మృతి బృహ్వృచుల చేతను శంఖలిఖిత స్మృతులు వాజసనేయుల చేతను, ఆపస్తంబ బోధాయ నీయములు తైత్తిరీయుల చేతను గ్రహింపఁ దగును మఱియు హాలా కాద్యాచరములు పాశ్చ్యుల చేతనె ఆహ్నికై ఋకాదులు దాక్షిణాత్యుల చేతనె ఉద్వృష భయజ్ఞాదులు ఉదీచ్యుల చేతను గ్రహింపఁ దగును. కనుకనె ఏక శిఖలు, కొందఱు కొందఱు త్రిశిఖులు, కొందఱు కొందఱు పంచశిఖులుగ నుందురు ఇది శిఖ వంటిదని పూర్వ పక్షము.

1 4 5 3 2

మూ. అపి వా సర్వధర్మాః స్యాత్ తన్న్యా యత్వాద్విధానస్య

16 సూ. లేక "పదార్థాః కర్తవ్యాః" పదార్థములో చేయదగును అని సామాన్యముగా చెప్పిన శ్రుతికి అట్లే చెప్పుట న్యాయ మగుట వలన శ్రుతిని అనుమానించి తత్తత్స్మార్తా చారములకు అనుకూలముగ శ్రుతిని గల్పించి తత్తదాచారాదులందె వ్యవస్థ చేయక సర్వధర్మములకు అనుకూలముగనె చెప్పవలయును. కనుక హాలాకాదులు సర్వులకు ధర్మమగునని భావము.

వివ:_ ఇది సిద్ధాంత సూత్రము.

1 2 3

సూ. దర్శనా ద్వినియోగః స్యాత్

16 సూ. శిఖాయాం ముండా భృగవః "భృగు గోత్రులు శిఖా ముండనము గలవారు" అని శ్రుతి గనిపించుటను బట్టి శిఖావిషయములో అట్లు వినియోగ మగును.

వివ:_ శ్రుతి గనిపించినచోట అట్లు శిఖ విషయములోఁ జెప్పు కొన్నను మిగిలిన విషయములో అట్లు చెప్పరాదని భావము.

2 1

సూ. లింగా ద్భావాచ్చ నిత్యస్య

18 సూ. కర్తృ విశేషమును నియమించు లింగము లేకపోవుట వలన అట్లు వినియోగ మగును.

2 3 1

సూ. ఆఖ్యాహి దేశ సంయోగాత్

19 సూ. ప్రాచ్యాది దేశ సంయోగము వలన ప్రాచ్యాది దేశస్థులని యాఖ్య యగును గదా.

వివ:_ ప్రాచ్యత్వము జాతి గాదు. ప్రాచీ దిక్సంబంధము వల్ల ప్రాచ్యుడని వ్యవహారము గలుగు చున్నది.

రాజులు రాజసూయము చేయుదురన్నట్లు దాక్షిణాత్యులన్యేపిలువఁబడువారు అహ్నీ నైఋకాదులను జేయుదురని, ఉదీచ్యులనఁ బడువారు ఉద్వృష భయ జ్ఞాదులను జేయుదురని, ప్రాచ్యులనఁ బడువారు హోతా కాదులను చేయుదురని యనరాదు దక్షిణ దేశమునుండి బయలు దేఱినవాఁడు తూర్పున ఉన్నను, ఉత్తరమున ఉన్నను అహ్నీ నైఋ కాదులను జేయు చునే యుండును. అట్లే ఉదాచ్యులును దేశాంతర మందున్నను ఉద్వృ ష్టభ యజ్ఞాదులను ప్రాచ్యులును హోలకాదులను జేయుచునే యుండును.

అన్య దేశీయుఁడును. దేశాంతరగతుఁ డయ్యును వియోగమును బట్టి పర వదార్థములను జేయఁడు కాన వ్యవస్థ లేదు. రా జు రా జనూ య ము జేయ వలయు ననుచోట మాత్రము జాతి నియతము అని తెలియునది.

4 5 3 1 2

మూ. న స్యా ద్దేశాంతరేప్యితి చేత్

20 నూ. దేశ సంయోగము వలన బాహ్యాది నామములు గలుగ నన్నచో దేశాంతరము లఁదున్న వారికి మాధురాది నామములు గుడుతక పో వలసి వచ్చును.

వివ:- ఇది వరలో మధురలో నుండుటచే మాధురుఁడని పిలువఁ బడినవాఁడు ఇప్పుడు మధురలో నుండక మఱొ చోట నుండుటవల్ల ఆ దేశము పేరేగాని మధురతా సంబంధించిన మాధురుఁడని పేరు గలగక పోవలసి వచ్చును. కాని లోకములో దేశాంతరము నందున్నను మాధు రాది నామములు వ్యవహరింపఁ బడుచున్నవని ఆక్షేపము.

4 2 1

మూ. స్యా ద్యో గాఖ్యా హి మాధురవత్.

21 నూ మధుర యందుఁ బుట్టిన వానిని మాధురుఁడని పిలిచి నట్లుగా ప్రాగ్దిక్కునందుఁ బుట్టినవాఁడు పాశ్చ్యుడనియౌగికముగాఁ చేరుగా నగును.

వివ:- కనుక ఇతర దేశ సంయోగ మున్నను దేశాంతర గతునకు ప్రాచ్యుఁడనిపేరు ప్రాగ్దిక్కు నందుఁ బుట్టినవాఁడని యౌగికార్థమ్ చెప్పి నపుడు విరోధము లేదని భావము.

మూ. కర్మ ధర్మో వా పశ్వణవత్.

22 నూ. ప్రాగుదుగ్ది క్ప్రవణుఁడైన వానిని వైశ్వదేవములోఁ బ్రాచీన ప్రవణుఁడని యన్నట్లు పాశ్చ్యపదమ దగ్గఱ పాశ్చ్యుఁడని కర్తకు విశేషణముగాక పాశ్చ్య దిక్కునందుఁ జేయు కర్మకుఁ గలుగు ధర్మము గాఁగాని చెప్పినను విరోధము లేదు.

వివ:_ దిక్కులు కూడ ఒక యవధిని బట్టి చెప్పఁ బడును గాన ఒక దానిని బట్టి ప్రాగ్దేశమైనను అది దక్షిణా దిక్కులుగా వచ్చును. కనుక ఒక దేశమె ఒకరికిఁ బ్రాగ్దేశము ఒకరికి దక్షిణా పథము అగును. ఇట్లే మిగిలిన వని తెలియునది.

2 3 1

మూ. తుల్యంతు కర్మ్ణధర్మేణ.

23 సూ. ఇదియును గర్మ్ణ ధర్మముతో దుల్యమైనదేయను.

వివ:_ నల్లని మనుష్యునిచేఁ గర్మఅనుష్ఠింపఁ బడునపుడు ఆకర్మకును ఆ మనుష్యుని నల్లఁ దనమునకు సంబంధము లేదుగాన నల్లఁదనము కర్మకు అంగము గానట్లు ప్రాచ్యుఁడు చేయు కర్మకుఁ బ్రాచ్యత్వము అంగముగాదు. కనుక ప్రాచ్యులు హోలాకాదులను జేయుచున్నారు, అను నపుడు ప్రాగ్దిక్కులందున్నవారే హోలా కాదులను జేయవలెను. ఇతరులు చేయరాదు అను వ్యవస్థలేదు. అది సర్వులు ఆచరింప వలసినదే సర్వ ధర్మమే యని భావము. వైశ్వదేవ కర్మలో ప్రాచీన ప్రవణముమాత్రము శ్రుతిలోఁ జెప్పఁ బడుటచే నియతమని తెలియునది.

సాధుప్రయోగ నియమాధి కరణము 6

1 2 3 5 4 6

మూ. ప్రయోగోత్పత్త్య శాస్త్ర త్వాచ్చ ఙ్దేమ నవ్య వస్థా స్యాత్

24 సూ. అ యా శబ్దముల ప్రయోగోత్పత్తి వ్యాకరణశాస్త్ర సిద్ధము గాక పోవుట వలన శబ్దముల విషయమై ఇది సాధువు ఇది యసాధువు అను నియమము కలుగదు.

వివ:_ లోకములో జనులు వ్యవహారముతో అనేక శబ్దములు ఉప యోగించుచుందురు. ఆ యువయోగము పరంపరా సిద్ధముగాని వ్యాకరణ సిద్ధము గాదు. కాన ఆశబ్దములు వ్యాకరణ సాధువులైనను కాకపోయినను వానివల్ల అనాదిగా అర్థబోధ కలుగుచున్నది. దానికి పరంపరగా వ్యవహ

రించుటయె కారణము. కాన ఆ పరంపరగా వాడునవి వ్యాకరణ సాధువులు గాకపోయినను బాధలేదు కాన ఇది సాధువు, ఇది ఆసాధువు అని యమ్ము అక్కఱ లేదని పూర్వపక్షి ఆక్షేపము. సంస్కృత వ్యాకరణ మహా భాష్యములో గో శబ్దమునకు గా వీగోణీ గోతా గోపో కలిక అనునవి యసాధువులు అని చెప్పఁబడెను. ఈ నీయమమేల అని ఆక్షేపణము వచ్చెను వచ్చినాఁడు వచ్చాడు వచ్చేడు మొదలగున వానిచే వ్యవహారము లో అర్థ బోధ కలుగుచున్నది. కనుక వచ్చెను వచ్చినాఁడుమాత్రమె సాధువనుట యేలశంక.

1 2 3 4

మూ. శబ్దే ప్రయత్న నిష్పత్తే ర్వరాధాన్య భాగిత్వం.

25 సూ. శబ్దము విషయములో ఉచ్చారణమున నాభి మొదలు కంఠము వఱకు బాహ్యాభ్యంతర ప్రయత్నములు ఉత్పన్న మగుటవలన ఆ ప్రయత్నములో పొరపాటు జఱుగును గాన వ్యవస్థ అక్కఱ లేదనరాదు.

భావ:- సరిగాఁ బలుకలేక గోవు ప్రభృతు ను గావీగోణీ ఇత్యా దులు ధర్మఖ్యేడలు పలుకుదురు గాన ఆ ప్రమాదోచ్చరితములను సాధువు లనరాదు అని భావము.

మూ. అన్యాయ శ్చానేక శబ్దత్వం.

26 సూ. ఇట్లు ఒక దానికి గావీత్యాది శబ్దములు సాధువులనుట న్యాయముగాదు. అపుడు ఒక వస్తువును బోధించుటకు + అనేక శబ్దము లుండును. అది న్యాయముకాదు.

వివ:- సాదృశ్యమున బట్టి గావీ గోణీత్యాదుల వలన అర్థబోధ కలిగినను అట్లు అనేక పదములు సాధువులనుట న్యాయము. హస్తము కరము పాణి మొదలగునవి యొక శబ్దమునకే వాచకము లనేకములైనను అభియుక్తుల యుక్తిని బట్టి వాటికి అర్థముతో సంబంధము అనాది గావున అవి సాధువులని తెలియునది.

1 2 3 4

మూ. తత్ప్రతిత్వ మభియోగ విశేషాత్ స్యాత్.

27 సూ. సాధుత్వా సాధుత్వ విషయములో అభియుక్తోక్తుల విశేషమువలన తత్త్వజ్ఞానము గలుగును.

వివ:– అయితే గోవ్ర అనునది సాధువు గావీత్యాదులు అసాధువులనుట నిశ్చయమేమనఁగా ఆని యభియుక్తోక్తులైన వ్యాకరణ నియమాల వలన గోవు మొదలైనవి సాధువులని గావిత్యాదులు అసాధువులని నియమము గలుగునని భావము.

1 2

మూ. తద శక్తిశ్చ తదను రూపత్వాత్.

28 సూ. సాధుశబ్దముల నుచ్చరించుటలో అశక్తి యున్నది. కనుక అట్లు పలుకఁ బడుచున్నది. ఆ యసాధుశబ్దమును సాధుశబ్ద రూపము ననుసరించుటవలన అర్థబోధ కలుగు చున్నది.

వివ:– కొందరు గో శబ్దమును పలుకుటలో అశక్తియుండుట వలన గావి ఇత్యాదులను పలుకుదురు. అసాధవైన ఆగావి శబ్దమునువిని దానినే సాధువనుకొని అట్లే పలుకుదురు. మఱియుము గో శబ్దమునకు గావి అనునది సరూపముగా నుండుట వలన గావి అను దానిని విన్నవారు "ఇతఁడు గో శబ్దమును పరిగాఁ బలుకలేక గావి అనెను" అనుకొని దానినిబట్టి అర్థము చేసికొని దానికి పరిగా సమాధానము చెప్పుదురు. అతప్ప దానినివిన్న వారు అదే సరియైనదని అదే పలుకుదురు. ఇట్లు అంధ పరంపరగా అది వాడుక లోనికి వచ్చును. కాన అది అసాధువని తెలిపి నియమించుటకు వ్యాకరణము అవసరమని భావము.

1 2 3

మూ ఏకదేశత్వాచ్చ విభక్తి వ్యత్యయే స్యాత్.

29 సూ. శబ్దమునకు ఏకదేశమగుట వలన వేఱు విభక్తియున్నను అర్థ బోధ కలుగును.

వివ:– అశ్మకములచేత వచ్చుచున్నను, అని యనఁగా అశ్మకదేశములను-డివచ్చుచున్నను. అనుటకుబదులు అశ్మకములచేతఅనుచున్నాడు

అని ఆశబ్దిక దేశమగు అశ్మకములచేత అను దానినిబట్టి శ్రోతలు సరిగా అర్థము చేసికొందురు. అట్లే గావిత్యాదులనుబట్టి అర్థబోధ కలుగుచున్నది. కాన అర్థబోధ కలుగుటను బట్టి గావిత్యాదులసాధుపులనరాదని భావము.

నా లోక వేదములందు శబ్దార్థము లొకటెయను తెలుపు-నధికరణము.

సూ 2 శే 1

మూ. ప్రయోగ చోదనా భావా దర్థికత్వ మవిభాగాత్-

వి॥ సూ ఈ శబ్దములు ఈ యర్థములు వైదికములు ఇవి లౌకిక ములు అను విభాగ లేకమ పోవుటవలన అవియేయివి యైనప్పుడే ప్రయోగ చోదన సంభవించుట వలన వైదిక లౌకిక శబ్దము లొక్కటేగాని భిన్న ములు గావు.

వివ :- లోకములో అగ్ని శబ్దమునకు స్వరములేదు వేదములో స్వరము గలదు. లోకమున దేవాః అని వేదమునందేవాసః అని ప్రయోగించవఁబడును. ఇట్లు శబ్దములు భిన్నముగాఁ గనవట్టుచున్నవి. "ఉత్తానా వైదేవగవా వహంతి" ఏవి దేవతల గోవులో అవి యుత్తానములై వహించుచున్నవి అని యనఁగా ఏవి యుత్తానములైవహించుచున్నవో అవి గో శబ్దమునకు అర్థము. అని వేదమున లోకముకంటె భిన్నార్థముగ గనిపించుటను బట్టి సంశయము గలుగఁగానిట్లు చెప్పఁబడెను. మరియుగోవుఅనఁగా సామాన్య జ్ఞానము కలుగును. కాన గోవును తీసుకొనిరమ్ము అనఁగా గో సామాన్యమును దీసికొనివచ్చుట యసంభవము. అట్లు చెప్పుట వలన అనర్థకమును అగును. గనుక గోవు అనఁగా గో వ్యక్తి అర్థము చెప్పుకొన వలయును. గో పద ప్రయోగములో వ్యక్తి యని యర్థము చెప్పినప్పుడే చోదన ఉండును అందుచే ఆకృతి సామాన్యము చెప్పక వ్యక్తినే చెప్ప వలయునని సూత్ర భావము. ఇది పూర్వపక్షి సూత్రము.

మూ. అదర్శ్య శబ్దత్వాత్.

20 సూ. శబ్దార్థము ఆ కృతి సామాన్యమే యయినచో ద్రవ్యమును ఆశ్రయించిన శబ్దప్రయోగము గుదురకపోవుటవలన శబ్దార్థము వ్యక్తి గాని ఆకృతిగాదు.

వివ:_ ఆవు గోపులిమ్ము అన్నపుడు ఆవు గో వ్యక్తులనిమ్ము అని చెప్పుకొన వచ్చును. ఆకృతియే యైనచో అట్లు వలుకుట సంభవింపదని భావము. ఇదియూ పూర్వ పక్షి సూత్రము.

సూ. అవ్య దర్శనాచ్చ.

21 సూ. ఇతరమైనదానిని ఆలంబనముచేయుము ఇత్యాది శ్రుతులలో అన్యపదము కనిపించుటవలనను వ్యక్తియే గాని ఆకృత యర్థముగాదు.

వివ:_ "యది వటురుపాకృతః వలా యేత్ అన్యంతద్వర్ణం తద్వ యస మాలభేత్" "తీసికొని రాఁబడిన వటువు పాఱిపోయినచో ఆ రంగు గల ఆ వయస్సుగల మఱొక దానిని ఆలంభనము చేయవలయును." ఇత్యాదులలో అన్యపదమును బట్టి వ్యక్తినే చెప్పవలయును. ఆకృతియే అర్థమైనచో ఆ కృతిలో అన్నియుఁ జేరిపోపును గావ అన్యమును ఆలంబ నము చేయుమనుట అసందర్భమని భావము. ఇదియు పూర్వపక్షి సూత్రము.

2 1

సూ. ఆకృతి స్తుక్రి యార్థ త్వాత్.

22 సూ. కృతి వాక్యములు క్రియా ప్రయోగమే ప్రయోజనము గల వటగు వలన శబ్దార్థము ఆకృతియేగాని వ్యక్తిగాదు.

వివ:_ ఇది సిద్ధాంత సూత్రము, శ్యేనచితంచిన్వీత్ స్వర్గకామ: స్వర్గము కోరువాడు శ్యేనా కృతిగల స్థండిలమును చయనముచేసి అగ్నిని చయినము చేయవలయును అనుచోట శ్యేన పదమునకు శ్యేనవ్యక్తి అని చెప్పినఁ గుదురదు. శ్యేనాకృతి యని చెప్పవలయును. "వ్రీ హ్రీనపేక్షత్" "వడ్లను పేక్షించు చున్నాఁడు. అనుచోట పర్వవ్రీ హ్యాకృతి అని చెప్పుట సంభవింపదు. కావ ఇట వ్రీకి వ్యక్తిని చెప్పవలయును శబ్దార్థము

వ్యక్తి అందమా "శ్యేనచితం" అన్నచో చిక్కు గలుగుచున్నది. పోనీ ఆకృతి అందమా "వ్రీహీన పోక్షుల" అన్నచోట చిక్కుగలుగుచున్నది. గోవును తీసికొని రమ్ము, ఆఁబు గోవులనిమ్ము మఱొకదానిని అలంభనము చేయవలయుననుచోట్ల ఆకృతియర్థము చెప్పినచో దోషములు చెప్పఁబడెను. కాని ఇందుశబ్దార్థము అకృతియని చెప్పుటయే న్యాయము. గోవు అను శబ్దము పలికి నంతట గోజాతి, గోవ్యక్తి గోవు సంబంధము సమూహము లింగము కారకము సంఖ్యట దోచును. శబ్దము వ్యక్తి విశిష్టమై యాకృతియందున్న దన్నచో వ్యక్త్యంతర విశిష్టము ప్రతీయమానము గాదు. కాన శబ్దముఆకృతి జ్ఞానమునకు నిమిత్తముఆకృతి జ్ఞానము వ్యక్తి జ్ఞానమునకు నిమిత్తమగును అని తెలియును.

మూ. న క్రియాస్యాదితిచే దర్థాంతరే విధానం నద్రవ్యమితి చేత.

34 సూ. "వ్రీహ్యా పోక్షం" వడ్లను ప్రోక్షించు చున్నాఁడు అను చోట ఆకృత్యర్థము చెప్పినపుడు ప్రోక్షణ క్రియ సంభవించిందన్నచో, ఆకృత అన్యపశువుస్థానమునందు అన్యపశువిధానము సంభవింపదు ద్రవ్య కార్యమగు ఒకగోవునో ఆరుగోవులనో ఇవ్వడమును ఇత్యాదులు సంభవింప దన్నచో,

మూ. తదర్థత్వాత్ ప్రయోగస్యావ విభాగః.

35 సూ. శబ్దమునకు ఆకృతి (జూపి) అర్థము చెప్పుట ద్రవ్య నియమము కొఱకు అగుటవలనఁ బైనిజెప్పిన ప్రయోగమునకు బాధలేదు.

వివ:- "వ్రీహీన పోక్షతి" వడ్లను పోక్షించుచున్నాఁడు. గోవు నిమ్ము అన్య పశువును దీసికొనిరమ్ము, ఆఁబు గోవులియ్య వలెను. 'ఇత్యాదులలో మొదట ఆకృత్యర్థము గలుగును. ఆకృతిప్రతీతమై ప్రోక్షనీయమైన వ్రీహులను ఆకృత్యర్థిక పశుశబ్దమునుఁ పశుపును విశేషించిచెప్పును. శబ్దమునకు వ్యక్తియర్థము చెప్పినచో ఏవ్యక్తికవ్యక్తియే యర్థమై విరోధించును. ఆకృతియె (జాతీయ) చెప్పినచో సర్వవ్యక్తులు అర్థమై ప్రయోగములో అన్నిటిని జెప్పుట కుదురదు గాన లక్షణచే తత్తదా కృతిగల (జాతి)వ్యక్తియే యర్థమగును గాన ఆకృతి పక్షము (జాతి పక్షము) శ్రేష్ఠమని భావము.

ఇంక మొదటి యధ్యాయమున నాల్గవ పాదము
ఉద్భిదాది శబ్దములకు యాగనామత్వము తెలుపు నధికరణము

2 1 3 4 5 6
మూ. ఉక్తం సమామ్నా యైదమర్థ్యం; తస్మాత్ సర్వం తదర్థం స్యాత్

1 సూ. విధియర్థ వాదమ్ము మంత్రములకు విహితార్థ ప్రకాశము లచే దర్శమందు మూడు విధములైన ప్రయోజనము లకొఱకు వేదము చెప్పబడినది; కనుక వేదము అంతయు ఈ మూటిలో ఏదో యొక ప్రయోజనము నిమిత్తమగును.

వివ:- ఇది పూర్వపక్ష సూత్రము. "ఉద్భిదా యజేత" ఇత్యాదుల ఉద్భిదమైన (భూమిని పెల్లగించివచ్చిన అంకురాది) ద్రవ్యముతో యాగ మును నిర్వర్తింప వలయుననియను నర్థము చెప్పవలయునా లేక ఉద్భిద మను యాగమును చేయవలయును అని లేక ఉద్భిద్గుణము గలదానితో యజింపవలయునా అని సందేహము విదిగాదు కాని అర్థవాద మందు మున్నచో విధింప దగినదానికి వాక్యశేషమగును. విహితార్థప్రకాశము గాదు గాన ఇంక మిగిలినది ఉద్భిద్గుణము గల ద్రవ్యములు అని గుణవిధి చెప్పవలయునని ఆక్షేపము.

1 5 6 3 4
మూ. అపివా నామధేయం స్యాత్ యదుత్పత్తౌ అపూర్వమధాయ కత్వాత్.

2 సూ. అట్లుగాక ఉద్భిదమనెడి యాగముచే యజింప వలయునని చెప్పుటచే సరిపోవుచుండ లక్షణచే ఉద్భిద్గుణము గలదానిచే చెప్పుట సంభవింపక పోవుటవలన ఏ యాగోత్పత్తియందపూర్వము పుట్టునో అట్టి యాగ నామధేయమే యగును.

వివ:- ఇది సిద్ధాంత సూత్రము.

చిత్యాగ్నిదిశబ్దములకు యాగ నామత్వమును దెలుపు నధికరణము. 3

3 మూ. యస్మిన్ గుణోప దేశః ప్రధానస్యే ఽ భిసంబంధః

3 సూ (వాక్యభేద ప్రసక్తి గలుగును గాన) ఏవాక్యమందుయూడి చేత అనేక గుణోప దేశము తోఁచుచున్నదో అది వాక్య భేదము పరిహరింపఁబడగునుగాన అది గుణవిధికాదు. పరిధానముగా యజేత (యజింపవలెను) అను క్రియతో సంబంధించును.

వివ:- "చిత్రయా యజేత" అనుచోట చిత్రి అనునది చితగుణమును చెప్పదు. చిత్రినామక యాగముచేయవలయును అని నామధేయమునే చెప్పును అప్పుడే అది యన్వయించును.

4 మూ. తత్పరిఖ్యం చాన్యశాస్త్రం.

4 సూ. "అగ్నిహోత్రం జుహోతి" అనుచోట వినఁబడుచున్న ఆగ్నిదికి(ప్రకృతం) ప్రాపకమగు అగ్నిః జ్యోతిర్జ్యోతి అగ్నిః స్వాహాఅని నుంత్రి లింగాదియైన ఏ యింకొక శాస్త్రమునగలదో అదికూడ కర్మనామ ధేయమే గాని గుణవిధికాదు. ఇట్లే ఆ ఘారమఘారయతి షంచదశాన్యాజ్యాద సప్త దశాని పృష్ఠాని "అను చోఁటగూడ ఆ ఘార, ఆ జ్యాపృష్ఠ పదములు కర్మనామ ధేయములె.

శ్యేనాది శబ్దములకు యోగనామత్వమును దెలుపు నధికరణము-4

5 మూ. తద్వ్యవదేశం చ,

శ్యేనేన అభిచర్య యజేత" సందంశేన అభిచర్యయజేతత్ గవాయుర్య జేత అనుచోట గుణమైన శ్యేనమునియొక్క వ్యవదేశము (సాదృశ్యము) ఎందుకలదో అది వానిలో సాదృశ్యము గలదియును నామమె యగును. ఎట్లు ఎక్కి శ్యేనముపడి స్వీకరింపుము. అట్లే శ్యేనసదృశ్యముగా అభిచరించుచు యజింప వలెనని భావము.

వాజపేయాది శబ్దములకు యాగనామత్వము చెప్పెడి అధికరణము

మూ. నామధేయే గుణశ్రుతేః స్యాద్వి ధేయమితిచేత

సూ. వాజపేయేన స్వారాజ్య కామోయజేత స్వారాజ కామాది వాజపేయముచే యజింపవలెను అనుచోట వాజ (అన్న) ముయొక్క ప్రియ ద్రవరసము అనగా గంజిచే యజింప వలెను అను (వాజయ) రూప వాము ధేయమందు గంజిరూప గుణము వినఁబడుటవల్ల గుణవిధానమే చేయవలయు నన్నచో

మూ. తుల్యత్వాత్క్రియ యోర్న 7
ఇది సిద్ధాంత సూత్రము క్రియయో అనఃఁ

సూ. చేయవలసిన యంశలో దర్శపూర్ణ మాసవాజ పేయక్రియలు తుల్యము లగుటవల్ల ద్రవ్యసామ్యమునుబట్టి దర్శమాసాది దేశము అవన్నము కావలసి వచ్చును.

వివ:_ దర్శపూర్ణ మాస వాజపేయములు చేయవలసినవి. కాన ఓషధి ద్రవ్యములైన యవాగు (గంజి) అను అన్నములో ద్రవ్యము వాజపేయ యాగములో గుణమైనట్లు ధర్శపూర్ణమాస యాగములోగూడ గుణము గాన గుణమనుటలో రెండిటికి సాదృశ్య మున్నది.

దర్శపూర్ణ మాస యాగము ప్రకృతి వాజపేయము వికృతి కనుక ప్రకృతివలె వికృతిని గూడ జేయవలెను అనున్యాయముచే దర్శపూర్ణ మాసముల ధర్మములను వాజపేయమునందు అతిదేశము చేయవలసి వచ్చును. అట్లు చేయవచ్చునది మాకిష్టమే అన్నచో పవ్రదర్శోప సత్కము వాజపేయము అని సౌమిక ధర్మ్రశవణము విరోధించునుకనుక అట్లనరాదు. ఏల యన దర్శపూర్ణ మానములో ఉపవదము లన్నవి లేవు. అందుచేత ఇది గుణవిధికాదు. కాన జ్యోతిష్టోమ యాగమునకు వికృతిరూపమైన యాగ నామధేయము.

ఏకశబ్దే పదార్థ వత్ 8

ఒకసారి ఉచ్చరింపఁ బడిన ధాత్వర్థము నందు (ఒక్కమాటు కర్మత్వ కరణత్వ న్యాయత్వాదులలో)

ఇతరమైన యవాగూరూపార్థ విధానమువలె యాగశబ్దము అనువాద్యాశయ మైనను దానికై అనువాదమువలె అగును. విధేయానువాద్యములో విరు ద్ధము లైనను ఒకే ప్రయోజనమందు వాని సమావేశము చేయవలసివచ్చును. ఇదిగుణ విధియైనచో స్వార్థమువలె పదార్థము కూడ చెప్పుటలో యజేత్ యజింప వలెనునను శబ్దము విప్రతిషేధము కాదు.

"స్వారాజ్య కామోయజేత్" అను దానిచే స్వారాజ్యకాముఁడు యాగము చేయవలెనను స్వాద్ధవిధి చెప్పఁబడుచున్నది. వాజపేయేన యజేతఅను చోట వాజపేయముచే యాగముచే యవలయును అనువాదము చెప్పఁబడు చున్నది. యజేత అనునది రెండుచోట్ల లన్వయించుఁ చున్నది. గుణ విధి చెప్పినచో రెండువిధములుగా అన్వయించుట కుదురదు. కాన స్వారా జ్యము గోరువాడు వాజపేయ యాగము చేయవలెను అని యాగనామ ధేయమేఅని చెప్పిన అన్వయముకుదురును గుణకథలో వాజపేయ గుణము గాచెప్పినచో క్రతుత్వమును యాగమును అని కర్మమంధును చెప్పవలసి అచ్చును అట్లు చెప్పరాదు, కాని వాజపేయ యాగమని యాగనామధేయమే చెప్ప వలయును కనుక వాజపేయమాచే యాగము, యాగముచే స్వారా జ్యము అను నర్థమున సంబన్ధ మగుచున్నది.

ఆగ్నేయాది శబ్దములలో గుణవాచకములను చెప్పు నధికరణము

తద్గుణాస్తు విధేయేర న్నప్రధానా ద్విధా నాశే న హ్యదస్యేనశిష్టాః ॥

యు దాగ్నే యోఽష్టాకపాలోఽ మావాస్యాయాంతో ర్ణమాస్యాం చాచ్యుతో భవతి" అనుచోట గుణవిధి యైనచో క్రత్వర్థాస్తాక పాలా: వని ఇట కర్మయు అనేకగుణములో విధి వఁ బడియుండును అట్లు విధిపఁ

బడక పోవుటచే ఇది గుణవిధి కాదన్నచో "విధీయ మానమై యాగార్థ మందును ఉక్తగుణము లందును క్రియయే విధేయము గుణములే విధే యములుఅని నియమించునది లేకపోవుటవలన అట్లనరాదు. అన్యవాక్యము చేత విహితము కానిచో అట్లు చెప్పవచ్చునుకనుక ఇది గుణవిధియే. ఇక్కడ అన్వయము అపూర్వములె కనుక నియమము సంభవింపదు. గుణవిశిష్ట క్రియావిధి సంభవించుట వలన వాక్యభేదము కలుగదు.

ఇందు అష్టకపాలములందు సంస్కరింపఁబడి అగ్ని దేవతగాఁ గలది ఆగ్నేయాత్వము విధింపఁబడుచున్న అదిదర్శము అమావాస్యకు పూర్వము పూర్ణమాసము కంటె పూర్వముచ్యుతముగాదు గాన అచ్యుతము అగ్నికై సంకల్పించి యాయబడినపుడు అది ఆగ్నేయమగును. అందుచేఇది ఈవిధ ముగా యాగము విహిత మగుచున్నది. అది యటుల విధింపబడుచు ఆగ్నిని అష్టాకపాలముగాచేయక విధించుటకు శక్యముకాదు. సంబంధము విధింపఁబడుచు సంబంధిని చేయకుండ చేయబడినదని చెప్పుటకు శక్యము గాదు అందువలన గుణవిధులు, ఎనిమిది కపాలములందు సంస్కరింఁబడి నది. వ్రీహి మయమైనదిగాని యవమయ మైనదిగాని పురోడశమె అగును. అది అనువాదము సిద్ధమై యిట కపాలమందు కనుచున్నాడు గాన అష్టా కపాలమని చెప్పబడుచున్నది. ఇతరమైనదానిచే కాచబడినదాన్ని గ్రహిం పరు. అందుచే ఈ పక్షమందు ఇతరమైనచో చెప్పఁబడక పోయినను వాక్య భేదముకలుగదు. ఎక్కడనైతే ఇతర వచనముచే శిష్టమైనవి గుణ ములగునో అక్కడ "అగ్ని హోత్రమును హవమును చేయుచున్నాడు." అన్నట్లు నామధేయ మగును.

బర్హి–రాది శబ్దము జాతివాచకములని చెప్పు నధికరణము. 10

మూ. బర్హి–జ్య యోగ సంస్కారే శబ్దలాభ దతచ్ఛబ్దాः 10

బర్హిసి ఆజ్యశబ్దములు అసంస్కారే= సంస్కార శూన్యములైనను శబ్ద లాభాత్= ఆ శబ్దములు ప్రయోగించుటవల్లనె చెప్పినను సంస్కారయుతశబ్ద నిమిత్త భిన్నమైనజాతి వాచకమో సంస్కరింపఁబడిన తృణములను బర్హి జాతి అని అందురు. సంస్కరింపఁబడిన ఘృతమును ఆజ్యమందురు. అట్లే

సంస్కరింపఁబడిన పిండిని పురోడాశమందురు. కాని సంస్కరింపఁ బడక పోయిన తృణములను ఒక పాత్రాంతమందు "బర్హిరాదాయ గావోగతీః" బర్హిస్సు= గడ్డిని, ఆదాయ తీసికొని గోవుల వెళ్ళెను అనుచున్నను అట్లే ఆజ్యమును అమ్మశక్యమైనది గానట్లు అట్లే పురోడాశేన మేమాతా ప్రహేలలక- దచాతి "పురాడాశము తనతల్లి ప్రహేలకలో 1 ఇచ్చుచున్నది ఇత్యాదిక ములు సంస్కరించఁబడినవి అను నర్థము వచ్చుచున్నది సంస్కరింప దానిలో అశబ్దములో వ్యభిచారింపఁ బడుటవల్ల సాదృశ్యమును ఆనఁగా జాతినె చెప్పునని భావము.

ప్రోక్షణాద్యాది శబ్దములో యేగికమూల చెప్పు నధికరణము-

ప్రోక్షణీష్వర్థ సంయోగాత. 11

"ప్రోక్షణీరాసాదయః" అన్న చోట ప్రోక్షణీశబ్దమును అర్థసంయోగమును అర్థ సందర్భమునుబట్టి యేగికముగనే గ్రహింప వలెను. ప్రోక్షించుటకు సాధనమైన జలములందు సేచన విషయక అర్థసందర్భమును బట్టి ప్రోక్షణీ పదము యోగార్థము.

"ప్రోక్షణ్యః" అనివ్ర అనుయఫసర్గధాతు వ్యత్యయ సముదాయ ఘునకు జాతి నిమిత్తతా ప్రయోగమునుబట్టి "సేచన సంయోగమువల్లనైతే ఉపసర్గధాతు కరణ వ్యత్యయ సహితమై ప్రోక్షణ నీళ్ళలా వ్యవహరించుట జరుగుచున్నది గాన ప్రసిద్ధియెయనుగ్రహింపఁబడిన దగుచున్నది అందు ఘృతమును ప్రోక్షించుట యను యేగికార్థము కలుగు చున్నది.

నిర్మంథ్య శబ్దము యేగికమె అని తెలుపు అధికరణము.

తథా నిర్మంథ్యే. 12

ప్రోక్షణీ అను దానికివలె అట్లేనిర్మంథ్య శబ్దమునందు యేగికార్థమె నిర్మం థ్యముచేత సంస్కారముచేత ఇటుకయు పక్వమగుచున్నది అని సంస్క రింపఁబడినదాని యర్థమందిక అచిర మధితాగ్నియందు కనిపించుటవలన నిర్మంథ్య శబ్ద సంస్కారక శబ్దము.

వైశ్వదేవే వికల్ప ఇతి చేత 1-4-13

వైశ్వదేవే= వైశ్వదేవశబ్దము వికల్పము (సర్వయాగములను గుణవిధిగా విధించుట కాలేక సముదాయానువాద రూపముగా నామధేయమా అన్నచో

న ప్రకరణాత్ ప్రత్యక్ష విధానాచ్చ నహి
ప్రకరణం ద్రవ్యస్య (1-4 14)

ప్రకరణాత= ప్రకరణమునుబట్టి, ప్రత్యక్ష విధానాత చ= ప్రత్యక్ష ముగ వైశ్వదేవేన యజేత వైశ్వదేవముచే యజ్ఞము చేయవలెనని విధించుట వలనను నహి= పైని చెప్పినది చెప్పరాదు. ఇది ద్రవ్యస్య= ద్రవ్యమునకు సంబంధించిన అగ్నాది దేవతారూప ప్రత్యయమయొక్క ప్రకరణము కాదు. కనుక వైశ్వదేవ శబ్దము సముదాయార్థము కలది.

మిథశ్చానర్థ సంబంధః (1-4-15)

మిథః= విశ్వదేవులతో అనోన్యము

అనర్థము= అర్థముతో సంబంధము కాదు.
"వైశ్వ దేవేన యజేత" అన్నపుడు ఒకేసారిచెప్పబడిన ఈ వైశ్వదేవ శబ్దముచేత వైశ్వదేవమునను సముదాయ రూప వైశ్వదేవమేగాని విశ్వ దేవులు అని విశ్వదేవులతో అన్యోన్యము సంబాదార్థము కాదు.

వివ:- వైశ్వ దేవ శబ్దమునకు అవృత్తి చేయకుండ విశ్వయాగ దేవతలకు ఉద్దేశ్య విధేయ సంబందము. అన్యోన్యముచెప్పరాదని భావము

పరార్థత్వాత్ గుణానామ్. (1-4-16) గుణానాం= గుణములకు పరార్థత్వాత్= పరార్థత్వమవుట వలన

సూ. గుణములు పదార్థములు (అవధానములు) గాన ప్రధాన మైన వైశ్వదేశ శబ్దమును అవృత్తి చేయుట శక్యమయెగాదు కనుక ఒకేసారి చెప్పబడిన వైశ్వ దేవ శబ్దమునకు వైశ్వదేవ యాగమె చెప్పవలయును విశ్వదేవులున్నచో వారికి ఒకేఆహుతి యిచ్చుట కుదురును. ఎన్నో యాహుతులలో అన్ని చెప్పవలసి యుండును.

వైశ్వా నరేఽష్టత్వాద్యర్థ వాదాధికరణము.

పూర్వవంతోఽ విధానార్థా, స్తత్వామర్థం సమామ్నా యే (1_4_17) పూర్వవంతఃఽ= ఇందు చెప్పఁబడినవి విధానార్థముగలవికావు కనుక సమామ్నాయములు వానిలో ఎనిమిది కపాలమునకు విధి సామర్థ్యము గాదు.

వైశ్వానరం ద్వాదశకపాలం నిర్వపేమ్మ్రతేజాతే పుత్రుఁడు పుట్టెగా పన్నెండు కపాలములుగల వైశ్వానర యాగమును చేయవలెను "అన్నచో యదష్టా కపాలో భవతి గాయత్రై వైనం బ్రహ్మవర్చసేన పునాతి ఏది ఎనిమిది కపాలములు గలదో దానిని గాయత్రియే బ్రహ్మవర్చస్సుతో పవిత్రమును చేయును. "అని యా విధముగా అనేక కపాలములు వినఁబడుచున్నవి. ఈ ఎనిమిది కపాలములు అన్నది గుణవిధులా అర్థవాదములా అని సందేహము కలుగఁగా "అది గుణవిధులే ఏలయన ఇదివరకుఁ జెప్పఁబడిన ఏ విధానార్థకములుగావు ఆ వాక్యమునకు సమామ్నాయములో ఇదివరకు చెప్పకుండుటయను సామర్థ్యమున్నది. అని ఇదివరలోఁ జెప్పఁబడలేదు. చెప్పినచో మరలచెప్పినచో అవి అర్థవాదములై అనర్థకములు కావలసి వచ్చును. ఇక్కడ ఎనిమిది కపాలములని ప్రత్యక్షముగా స్తుతి యున్నది. పన్నెండుకపాలమనిన్నిఁటి పరోక్షస్తుతి, ప్రత్యక్షస్తుతి యున్నఁడు పరోక్షస్తుతి ఏల అందుకు ఇతి గుణనిధులై.

పు

గుణస్య విధానార్థేతద్గుణాఃప్రయోగే

స్యురనార్థకా నహితం వ్యత్యర్థ వత్తాఽస్తి (1_4_18)

గుణస్య=ఎనిమిది కపాలముల రూపమైన గుణమునకు తు= అయితే, విధానార్థే= విధానమును జెప్పు వాక్యమందు అతద్గుణాఃఽ= పన్నెండు కపాలములు గల వైశ్వానరయాగమును చేయవలెను అన్నవి వానిగుణములు ప్రయోగే= అనుష్ఠానములో అనర్థకములాస్యుఃఽ= మేగును తత్ప్రతీ= దానిగూర్చి ఎనిమిది కపాలు అన్నదానిగూర్చి అర్థవోతా= సార్థక్యమునహి= లేదుగదా.

ఎనిమిది కపాలములు అను గుణమును విధించినప్పుడు ఆగుణములోలేవి వన్నెండు కపాలములుగల వైశ్వానరయాగము చేయవలయునని అనుస్థానములో వన్నెండు కపాలములు ఉపయులు కావు పోనీ దానిలోము వన్నెండు కపాలములు గల కర్మయందు ఎనిమిది కపాలములు కలదానికి సార్థక్యము లేదు కమక అవి అర్థవాదములె.

తచ్ఛేషో మోవ పద్యతే 1_4_19

తచ్ఛేషఃవన్నెండు కపాలములను విధించుదానికి శేషమనుట ఉపపన్నము కాదు ముందు చెప్పఁబోవు వన్నెండు కపాలస్తుతికిని నిది కపాలములతో ఎట్లునుగూడ సంభవింపదు.

అవిభాగాద్విధానార్థే స్తుత్యర్థేనోపపద్యేరన్ (విధానార్థే= 1-4_20) సంఖ్యావిధానార్థములో అవిభాగాత్=వన్నెండు కపాలములనుచాటి వన్నెండిటిలో ఎనిమిది కపాలములను చాటుచున్న ఎనిమిదిగణముగాఁగాక ఇమిడియుండుటవలన, అట్లు చెప్పుట స్తుత్యర్థ స్తుతికోనము కావ ఉపపద్యేపవ ఉపస్యమగును, వన్నెండు గలసి అతయతి, ఆయనయతిలో ఎనిమిది అవయవములో అవయతి అవయవములుండుట ఉపవన్నమే గదా ద్వాదశ కపాలస్తుతికై అష్టాకపాల శబ్దము పరిపడును.

కారణంస్యాదితిచేత్ (1_4_21)

కారణం= అట్లు చెప్పుటలో కారణము స్యాత్=ఉంచును, ఆతిచేత్=అన్నచో నూ గాయత్త్యై వైనం బ్రహ్మవర్చసేన పునాతి, అన గాయత్రి చేతవ్ పీనిని బ్రహ్మవర్చస్సుచే పవిత్రము చేయవలెనుఅని ఫలము వినఁబడుటచే అది అష్టాదశ కపాలలకు కారణము ఎందుకుకాదు. అన్నచో కనుక కపాలములను బట్టియే విధులు అవును.

ఆనర్థక్యాదకారణం కర్త్వర్థి కారణాని గుణార్థే విధీయంతే. (1_4_22) ఆనర్థక్యాత్=అనర్థకములగుటలల్ల కారణం=కారణముకావు కర్తృ=కర్తకు (ఫలముల విషయమై గుణార్థే= స్తుతి నిమిత్తమై కారణాని= కారణములు విధీయంతే= విధింపఁ బడుచున్నవి.

వివ:- విధులు కోరిక కోసమైనచో వాక్యములు వేఱువేఱు కావలెనా "వైశ్వానరం ద్వాదశ కపాలం నిర్వపేత పుత్రో జాతే పుత్రుడు పుట్టంగా వచ్చెండు కపాలములుగల వైశ్వానరయాగమును చేయవలెను" అన్నది ఒకవాక్యము ఇది ఉపక్రమము; యత్ ద్వాదశకపాలోభవతి. ఎందువల్ల వచ్చెండు కపాలములు గలదో, జగత్యైకాస్మిన్ వసూన్దధాతి" జగతీచంద స్సు చేతనేదీనియందు వసువులను ధరించుచున్నాడు, "యస్మిన్ జాతే ఏతా" ఇష్టిం నిర్వపతి, ఏపుత్రుడుపుట్టి ఈ యష్టిని చేయుచున్నాడు పూత వీవస తేజస్వీ అన్నాదః, ఇంద్రియావీ, వసూమాన్ భవతి, అతడవిత్రులడేయయి .తేజస్సు కలవాడై, అనభక్షణ శక్తి గలవాడై ఇంద్రియ సామర్థ్యము గలవాడై వసువులుగల వాడగును అనునంత వరకుగల విరులాకాము కొఱకు దీనిమధ్యలో ఎనిమిది కపాలములో వినఁటకు చున్నదై వీనితో సంభంధించక పోయినచో వేరువేరు వాక్యములగును కర్త కైతే పవిత్రాత్యాదులు కారణము లగును. "పవిత్రఁడే అయి ఈ మొదలైనవి వైశ్వానర యాగమందు స్తుతిక్రియన్న విధి వఁబడుచున్నవి. యస్మాత్‌గాయత్ర్యై వైనం బ్రహ్మవర్చసేన పునాతి వూతవీ వసుః ఎందువల్ల గాయిత్రి చేతనేవీనిని బ్రహ్మ వర్చస్సుచేత అతడు పవిత్రుడగును.

యస్మాత్ త్రివృత్తైనా స్మింస్తేజోదధాతి తేనతేజానకు ఎందువల్లత్రివృత్తుచే వీనియందు తేజస్సును ధరించుచున్నాడు ఆందుచేత అతడు తేజస్సుగల వాడగును. యస్మాత్‌విరాజైవ అస్మినన్నాద్యంద ధాతితేనన్నాదః ఎందు వల్ల విరాజసామచేత వీనియందు అన్నాదులను ధరించమన్నారు అందుచే అన్నము తిను వాడగును యస్మాత్ త్రిష్టు భైవాస్మిన్ ఇంద్రియం దధాతి తేన ఇంద్రియావీ ఎందువల్ల త్రిష్టుబ్బుచేత వీనియందు ఇంద్రియము నుధరించుచున్నాడు అందుచేసమర్థేంద్రియములు గలవాడగును యస్మా జ జగత్తైన వాస్మిన వసూని దధాతి తేన వసుమాన భవతి ఎందువల్ల జగతి ఛందస్సుచే వసువులు గలవాడు చున్నాడు. విధులు కోరికలు తీర్చక అర్థవాదములుకానిచో ఇవి అనర్థకములగును, అందువలన అష్టకవాలాదులు బ్రహ్మవర్చసాదులు కారణములు కాన ఎనిమిది కపాలములు ఇత్యాదులు అర్థవాదములు అనఁగా స్తుతి వదములు.

యజమాన శబ్దము తచ్ఛ్రాదిస్తుతి పదములనిచెప్పు అధికరణము తత్సిద్ధిః(1-4-23)

యజమానః ప్రస్తుతః యజమానుఁడు ఱాయి యజమాన ఏక కపాల యజమానుఁడొక కపాలము కలవాఁడు ఇత్యాదులలో గుణనిధి (స్తుతి)ః యా అర్థవాదము అని నందేహము గలగఁగా ఇట్లు అపూర్వముగా విధించుటచే యజమానుని కార్యం వ్రీసారము చేయుచున్న రనుటచే వ్రీస్తారము ఫలన యజమానుని తత్= కార్యమున సిద్ధిః= సిద్ధించుచున్నను

వ్రీస్తరే జుహు మాసాదయతి.

ఆగ్నేయాది శబ్దానా బ్రాహ్మణ్యాదిసూత్సర్థతాధికరణము జాతిః (1-4-24)

జాతిః బాహ్మణాది డుదయస్తుతి వయా ఆగ్నేయో వై బ్రాహ్మణః ఐంద్రో రాజన్యః వైశ్యోవైశ్వదేవః ఇత్యాది జాతివాచక పదములు స్తుతిపదములు

యూపాదిశబ్దములకు యజమానస్తుతి పరమాధికరణము. సారూప్యమే. (1-4-25)

యజమానో యువః యూపము యజమానుండె, ఆదిత్యోయూపః పలి యూపమునూ ఆదిత్యాదులందు యజమానాది సారూపార్థము చెప్పపలయును యుపుమణ్యము ఊర్ధ్వము

సూర్యునివలె తేజస్వత చెప్పవలయును కాన అవి అర్థవాదములు ప్రశంసా [1-4-26]

అపశవోవా అన్యేగో ఆశ్వేభ్యః అయజ్ఞోవా ఏషయోఽసామా. అసత్రింవా ఏతత్ యదద ఛందో మమ పశువులు లేవారు గో అశ్వములాంటి

ఇతరములు పశువులు కావు. సాకు లేనిది యజ్ఞముకాదు, ఛందస్సులేని ఫలముకాను అన్నచో అవశ్యాది శబ్దములు వశ్యాదుల నిందద్వారా గీతాది వర్ణింపా వరములు.

ఇంక బాహుల్యముగా సృష్టివ్యపదేశాధి కరణము.
భూమా [1-4-27]

సృష్టిరు పదవాతిలో సృష్టికారకమంత్రములను ధరించుచున్నారు. అన్న చోట సృష్టిలింగమంత్రములను ఎక్కువగా చెప్పుటచేత అర్థవాదమున్నుతి కి.

ప్రాణి భృచ్ఛబ్దానాం స్తుత్యర్థతాధికరణము.
లింగసమవాయాత్ [1-4-28]

లింగ సమవాయాత్= ప్రాపి లింగములుగల మంత్రముల సమీపమందు పఠించిన వాఁతో సంబంధమువల్ల ప్రాణము లేనివానిని గూడ ప్రాణుల కిందగ గ్రహించవ వచ్చును ప్రాణభృత ఉపదధాతి ప్రాణులను సమీపమున ధరించు చున్నాడు ఛత్రిధారులు వెళ్లుచున్నారు అన్నప్పుడు ఒక ఛత్రిము ధరించక పోయినను వానినిగూడ లక్షణచే గ్రహించినచో గ్రహించవ వలయును.

వాక్యశేషేణ సందిగ్ధార్థ గ్రహణమ్
సందిగ్ధేషు వాక్యశేషాత్ [1-4-29]

అక్త్రిః శర్కరాః ఉపదధ్యాత్ కడిపిన శర్కరలను నివ్వుదగ్గర ఉంచు చున్నాడు ఇత్యాదులందు నేయి నూనె మొదలైన వానిలో ఏదో యొక దానితో నో లేక నేతితోనో తడుపుట అని సందేహము గలవానితో వాక్య శేషమువల్ల తేజోవై ఘృతంను నుతై జమేవాగ్నించినుతే ఆయర్ష్ట్వం నేయి యెతోజన్య ఆయువె నేయి తేమ్పుగల అగ్నిన్ని ఉంచుచున్నాడు అను వాక్య శేషమువల్ల నేతితో దడవవలెను అను విధి చెప్పవలయును అనువాదము చేత విధేయార్థస్తుతిని బట్టి ఘృతమున్ని నిర్ధారణ గలుగును.

సామర్థ్యాను సారేణ వ్యవస్థ

ఆర్థాద్వా కల్పనైకదేశత్వాత్ (1-4-30)

అర్థతవా = వస్తువులసామర్థ్యముచేత ఏకదేశత్వాత్ = వేదైకదేశము వలన, కల్పనా విధేయార్థసిద్ధికల్పన.

హస్తేనా వద్యతి. స్రుచేణా వద్యతి, స్వధితినా అవధ్యతి హస్తముచే శుద్ధము చేయుచో స్రువసాత్రచేతఁచేయుచు స్వధితచేత శుద్ధము చేయుచున్నారు. ఇత్యాదులందు అవధాన సాధనత్వియము వ్యత్యేకము. అవదానోద్దేశము చేత లేక ద్రవ్యవిశేషము చేతనోలను చూచి ఫలానా దానిచేత అని నియమించునదియు లేకపోవుటవలన మొదటనే చెప్పినదాని చేత అవియు సిద్ధించుట చేతనో కల్పనవల్ల చెంతచేరు పురోడాశాదులకే అని గ్రహించుట వలన సిద్ధించును. కనుక వేదవ్యత సాధ్యము ధర్మాచారము.

అంజలినా సక్రూన వ్యదాతవ్యే జుహో రెండుచేతులుకలిపి జోడించుట అంజలి. అంజలిచే ఇచ్చుటయందు హోమము చేయుచున్నారు అని వ్యాకోశము గర్తవ్యమని గ్రహించ వలయును.

ఇ ది

జైమిని రచితమై చర్ల వెంకమాంబా నారాయణ శాస్త్రిల
తనయుడైన గణపతిశాస్త్రిచే అనువదింపఁ బడిన
పూర్వమీమాంసా దర్శనమందు నాల్గవపాదము

న మా ప్త ము